షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
RNI : APTEL / 2023 / 89152
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
1st Year Happy Work Anniversary.
Good for Health
Best for Readers
సంపుటి : 03 సంచిక : 149
శనివారం 06 జూన్ 2026 పేజీలు 8 వెల : రూ.3
Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.



# ఆంధ్రా రొయ్య.. ప్రపంచస్థాయికి వెళ్లాలి

విశాఖ ఆక్వా సదస్సులో చంద్రబాబు
బ్లూ ఎకానమీకి ఆంధ్రప్రదేశ్‌ను కేంద్ర బిందువుగా తీర్చిదిద్దుతామని సీఎం చంద్రబాబు వెల్లడి
అమరావతి నుంచి నెల్లూరు వరకు ఆక్వా కారిడార్ అభివృద్ధికి ప్రణాళిక
భారత సముద్ర ఆహార ఎగుమతుల్లో ఏపీ వాటా 38 శాతం అని వెల్లడి
ఆక్వా రంగ అభివృద్ధికి కేంద్రానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ
'ఆంధ్రా ష్రింప్.. ఇండియా సీ-ఫుడ్' అనే బ్రాండ్ స్థాపించాలని పిలుపు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 05)
భవిష్యత్ అంతా బ్లూ ఎకానమీదేనని, భారతదేశ బ్లూ ఎకానమీకి ఆంధ్రప్రదేశ్‌ను కేంద్ర బిందువుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో ఆక్వా రంగం అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. విశాఖపట్నంలో జరిగిన సీ-ఫుడ్ ఎగుమతుల జాతీయ వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆక్వా రంగ అభివృద్ధికి తన ప్రభుత్వ దార్శనికతను, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు.భారతదేశ సముద్ర ఆహార ఉత్పత్తిలో, ఎగుమతుల్లో ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే అగ్రస్థానంలో ఉందని చంద్రబాబు గణాంకాలతో వివరించారు. "దేశ మొత్తం చేపల ఉత్పత్తిలో ఏపీ వాటా 28 శాతం, రొయ్యల ఉత్పత్తిలో ఏకంగా 66 శాతం మనదే. దేశ సముద్ర ఆహార ఎగుమతుల ద్వారా వచ్చే ఆదాయంలో 38 శాతం, అంటే సుమారు రూ.28,000 కోట్లకు పైగా ఏపీ నుంచే సమకూరుతోంది. ప్రపంచ సీ-ఫుడ్ వ్యాపారంలో భారత్ వాటా కేవలం 5 శాతమే ఉంది. దీన్ని పెంచడానికి అపార అవకాశాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందితే, దేశ ఎగుమతులు కూడా వృద్ధి చెందుతాయి" అని ఆయన అన్నారు. ▶మిగతా 2లో

## Su-57ను కలిసి రూపొందిద్దాం.. భారత్‌కు పుతిన్ బిగ్ ఆఫర్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూన్ 05)
వైమానిక దళాన్ని బలోపేతం చేసే దిశగా ఐదోతరం యుద్ధ విమానాన్ని అమ్ములపొదిలో చేర్చుకునేందుకు భారత్ ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ నుంచి బిగ్ ఆఫర్ వచ్చింది. అధునాతన స్టెల్త్ సామర్థ్యాలు కలిగిన సుఖోయ్ ఎస్‌యూ-57 యుద్ధ విమానాలను భారత్‌తో కలిసి సంయుక్తంగా అభివృద్ధి, ఉత్పత్తి చేయడానికి, అలాగే కీలక సాంకేతికతలను పంచుకోవడానికి రష్యా సుముఖంగా ఉందని వెల్లడించారు. సెయింట్‌పీటర్స్‌బర్గ్‌లో అంతర్జాతీయ వార్తాసంస్థల అధినేతలతో మాట్లాడిన సందర్భంగా అధ్యక్షుడు ఈ ప్రతిపాదన చేశారు. భారత వైమానిక దళంలో ఐదోతరం యుద్ధ విమానాలు లేవు. మరోవైపు, పాకిస్థాన్ త్వరలో చైనాకు చెందిన షెన్‌యాంగ్ జె-35రూజు స్టెల్త్ ఫైటర్స్‌ను సొంతం చేసుకోనుందని వార్తలు వస్తోన్న వేళ రష్యా నుంచి స్పందన రావడం గమనార్హం. రక్షణరంగంలో తమ రెండు దేశాల మధ్య ఎలాంటి పరిమితులు ఉండవని చెప్పిన పుతిన్.. పరోక్షంగా పాశ్చాత్య దేశాలకు చురకలు అంటించారు. ఆ దేశాలు సాంకేతికతను బదిలీ చేసేందుకు పలు ఆంక్షలు విధిస్తుంటాయని గుర్తుచేశారు. అయితే సు-57 ఫైటర్ జెట్‌ను సంయుక్తంగా అభివృద్ధి చేసేందుకు రష్యా గతంలోనే భారత్‌కు అవకాశం ఇచ్చింది. 2018లోనే ఆ చర్చలు జరిగాయని ఆయన గుర్తుచేశారు. అయితే భారత్ అప్పుడు ఆ ప్రాజెక్ట్ నుంచి తప్పుకుంది. ఆ యుద్ధ విమానంతో పూర్తిస్థాయి కార్యాచరణ అవసరాలు తీరవని ఐఏఎఫ్ నిర్ధరించడంతో భారత్ వెనక్కి తగ్గింది. ఇదిలాఉంటే.. స్వదేశీ పరిజ్ఞానంతో ఐదోతరం జెట్‌ను తయారు చేసేందుకు భారత్ చేపట్టిన ▶మిగతా 2లో

## దేశంలోని మత్స్యసంపదలో 28 శాతం ఏపీ నుంచే సీఎం చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 05)
రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఆక్వా ఉత్పత్తుల నాణ్యతను పెంచుతామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. దేశంలోని మత్స్యసంపదలో 28 శాతం ఏపీ నుంచే వస్తోందని చెప్పారు. విశాఖపట్నంలో 'నేషనల్ సీఫుడ్ ఎక్స్‌పోర్ట్స్'పై నిర్వహించిన వర్క్‌షాప్‌లో కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. "సముద్ర ఉత్పత్తుల ఎగుమతులను పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. పదేళ్లలో 5 శాతం నుంచి 70 శాతం పెరుగుదల కనిపించింది. తక్కువ వ్యవధిలో ఎక్కువ ఉత్పత్తులను ఎగుమతి చేసే స్థాయికి వెళ్లాం. ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిలో దేశంలో ఏపీదే అగ్రస్థానం. రొయ్యల ఉత్పత్తిలో 66 శాతం, సీఫుడ్ ఆదాయంలో 38 శాతం మన రాష్ట్రం నుంచే వస్తోంది. రాష్ట్రంలో ఆక్వా ఉత్పత్తులు పెరిగేందుకు కేంద్రం అండగా నిలబడాలి. రొయ్యల ఉత్పత్తి మరింత పెరిగేందుకు ఏపీ అన్నివిధాలా అనుకూలం. విశాఖపట్నం, భీమవరం, కాకినాడ, నెల్లూరు, కృష్ణపట్నం ప్రాంతాలు ఆక్వా ఉత్పత్తి కేంద్రాలుగా ఉన్నాయి. రైతులు పొలాల్లో తీసిన కుంటలు కూడా సంపద సృష్టిస్తున్నాయి. రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలకు ఎప్పుడూ డోర్లు తెరిచే ఉంటాయి. వారు ఎప్పుడైనా నన్ను కలవొచ్చు.. ఫోన్ చేసి రావొచ్చు"అని చంద్రబాబు అన్నారు.

## దేశభక్తి ఉన్న యువ నాయకులను తయారుచేస్తా



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 05)
'వారసత్వ రాజకీయాలు, కులం, విభజన, ప్రాంతీయ రాజకీయాలతో జెన్ జీ విసిగిపోయింది. జవాబుదారీతనం ఉన్న రాజకీయాలను చేసే నాయకుల కోసం వారు చూస్తున్నారు. అందుకే నిజాయతీ, నిబద్ధత, దేశభక్తి ఉన్న యువ డైనమిక్ నాయకులను తయారుచేయడానికి కృషి చేస్తున్నాను' అని జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. "2008లో యువరాజ్యం కోసం పటిష్ఠ యువజన విభాగ నిర్మాణ ప్రణాళిక రచించాను. జనసేన ఇప్పుడు క్యాడర్ అనుభవం, పరిణతితో సంస్థాగత బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధంగా ఉంది. ప్రజా సమస్యల పరిష్కారానికి, దేశ నిర్మాణం కోసం పనిచేయడానికి సంసిద్ధమయింది' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ యువరాజ్యం యువజన విభాగానికి, 2005 నుంచి తనతో నడుస్తున్న వారికి పవన్ ధన్యవాదాలు తెలిపారు.

సమాచార సేకరణ కమిటీల నియామకం

ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి 28 మంది సభ్యులతో పార్టీ నిర్మాణ ▶మిగతా 2లో

## చిన్నారుల్లో మానసిక లోపాలను గుర్తించేందుకు 'నవచేతన'



మంత్రి సంధ్యారాణి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 05)
ప్రతి చిన్నారికీ జీవితంలో అత్యుత్తమ ఆరంభాన్ని అందించాలనే ఉద్దేశంతో 'నవచేతన' కార్యక్రమాన్ని ప్రారంభించి నట్లు మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. 0-6 ఏళ్ల వయసు చిన్నారుల్లో మానసిక ఎదుగుదల తీరును కృత్రిమ మేధ ద్వారా గుర్తించేందుకు ప్రత్యేక యాప్‌ను రూపొందించామన్నారు. చిన్నారుల్లో తొలిదశలో తలెత్తే మానసిక ఎదుగుదల లోపాలను గుర్తించి, అవసరమైన చర్యలు తీసుకోనున్నామని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 'అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల్లో స్థూల, ▶మిగతా 2లో

## రోజువారీ కార్యక్రమాలకు సైకిల్ వినియోగిద్దాం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 05)
ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుక్రవారం తమ రోజువారీ కార్యక్రమాలకు సైకిల్ వినియోగించాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఇలాంటి చిన్న ప్రయత్నాలే పెద్ద మార్పులకు నాంది పలుకుతాయని తెలిపారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 'సైకిల్ తొక్కడం వల్ల కాలుష్యం, ఇంధన వినియోగం తగ్గుతాయి. ప్రధాని మోదీ ▶మిగతా 2లో

## ఐదేళ్లూ దోచుకుని ఇప్పుడు వెన్నుపోటంటూ నిరసనలా?



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 05)
పాలించిన ఐదేళ్లు బందిపోట్లలా రాష్ట్రాన్ని దోచుకుతిన్న వైకాపా నేతలు.. ఇప్పుడు వెన్నుపోటు అంటూ నిరసనలు చేయడం సిగ్గుచేటని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి మండిపడ్డారు. వెన్నుపోటుకు గొడ్డలిపోటుకు పేటెంట్ హక్కు వైకాపాదేనని గురువారం ఓ ప్రకటనలో దుయ్యబట్టారు. తండ్రి ఆస్తిలో వాటా ఇవ్వకుండా సొంత చెల్లికి వెన్నుపోటు పొడిచిందెవరో ముందు వైకాపా నేతలు చెప్పి తర్వాత నిరసనలు చేయాలన్నారు. రాజకీయ లబ్ధి కోసం సొంత బాబాయిపై గొడ్డలిపోటు వేసింది ఎవరో ప్రజలు తెలియదనుకోవడం ఆ పార్టీ నేతల మూర్ఖత్వమని పేర్కొన్నారు. 27 సంక్షేమ పథకాలు రద్దు చేసి దళితులను, ఆదరణ పథకం, స్థానిక సంస్థలు రిజర్వేషన్లు రద్దు చేసి బీసీలకు జగన్ వెన్నుపోటు పొడిచిన విషయాన్ని మరిచిపోయారా? అని మండిపడ్డారు.

## వైఎస్ షర్మిలకు నిరాశ.. దక్కని రాజ్యసభ టికెట్

కర్ణాటక నుంచి మూడు స్థానాలను ప్రకటించిన పార్టీ అధిష్ఠానం
షర్మిలకు టికెట్ దక్కకపోవడంతో అభిమానుల నిరాశ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 05)
ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల కర్ణాటక నుంచి రాజ్యసభకు పోటీ చేయబోతున్నారంటూ గత కొన్ని రోజులుగా జోరుగా సాగిన ఊహాగానాలకు తెరపడింది. కాంగ్రెస్ అధిష్ఠానం తాజాగా ప్రకటించిన రాజ్యసభ అభ్యర్థుల తుది జాబితాలో షర్మిలకు చోటు దక్కలేదు. కర్ణాటక నుంచి ఖాళీగా ఉన్న మూడు రాజ్యసభ స్థానాలను భర్తీ చేసే క్రమంలో.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. ▶మిగతా 2లో

## గాన గంధర్వుడికి నిలువెత్తు నీరాజనం

నెల్లూరులో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహం ఆవిష్కరణ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 05)
తెలుగుకీర్తిని దశదిశలా చాటిన గానగంధర్వుడు శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం కేవలం గాయకుడు మాత్రమే కాదని, తెలుగు సంస్కారానికి నిలువెత్తు నిదర్శనమని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కొనియాడారు. బాలసుబ్రహ్మణ్యం 80వ జయంతిని పురస్కరించుకుని నెల్లూరులోని ఎన్టీఆర్ పార్కులో ఏర్పాటుచేసిన ఆయన కాంస్యవిగ్రహాన్ని గురువారం వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. బాలసుబ్రహ్మణ్యం నిరాడంబరత, భాషాభిమానం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ▶మిగతా 2లో

## మొదటి పేజీ తరువాయి

# ఆంధ్రా రొయ్య..
# ప్రపంచస్థాయికి వెళ్లాలి

ఈ సందర్భంగా రాష్ట్రంలో ఆక్వా రంగం సమగ్రాభివృద్ధికి ఒక బృహత్ ప్రణాళికను చంద్రబాబు ప్రకటించారు. అమరావతి, భీమవరం, కాకినాడ, విశాఖపట్నం, కృష్ణపట్నం, నెల్లూరు ప్రాంతాలను కలుపుతూ ఒక 'ఆక్వా కారిడార్' అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.

"ఈ కారిడార్‌లో పరిశోధన, ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, ఆధునిక టెక్నాలజీతో కూడిన ఒక సమగ్ర ఎకో సిస్టం ఏర్పాటు చేస్తాం. అతి తక్కువ వ్యయంతో అత్యధిక ఉత్పత్తి సాధించడమే మా లక్ష్యం. 'పాండ్ టు పోర్టు, ఫార్మర్ టు గ్లోబల్ కన్స్యూమర్' అనే విధానంతో ముందుకు సాగుతాం" అని తెలిపారు. 'ఆంధ్రా రొయ్య... ఇండియా సీ-ఫుడ్' అనే బ్రాండ్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.ఆక్వా రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు రాష్ట్రం పూర్తి సహకారం అందిస్తుందని చంద్రబాబు హామీ ఇచ్చారు. కేంద్ర మత్స్య శాఖ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటుకు 15 రోజుల్లోగా అవసరమైన స్థలాన్ని కేటాయిస్తామని ప్రకటించారు. కాకినాడ పోర్టు ఆధునికీకరణకు కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ హామీ ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. మెగా సీ-ఫుడ్ ప్రాసెసింగ్ పార్కుల ఏర్పాటుకు కేంద్రం సహకరిస్తోందని గుర్తుచేశారు.

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై చంద్రబాబు ప్రశంసల వర్షం కురిపించారు. "21వ శతాబ్దం నరేంద్ర మోదీదే. సరైన సమయంలో దేశానికి దొరికిన సరైన నేత ఆయన. భవిష్యత్తులో భారత దేశాన్ని అగ్రస్థానంలో నిలపడానికి ప్రధాని మోదీ అద్భుతంగా కృషి చేస్తున్నారు. ఆయనను మరింత బలపర్చాల్సిన అవసరం ఉంది" అని చంద్రబాబు అన్నారు.

ఈ సమావేశానికి తాను సైకిల్‌పై వచ్చానని, సైక్లింగ్ ద్వారా ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఖర్చులు కూడా తగ్గుతాయని సూచించారు. ఆక్వా ఉత్పత్తుల్లో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుందని, ప్రజలు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# వైఎస్ షర్మిలకు నిరాశ..
# దక్కని రాజ్యసభ టికెట్

కర్ణాటక కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థులు వీరే:

మల్లికార్జున్ ఖర్గే ఈరోజు నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, మాజీ సీఎం సిద్ధరామయ్య సహా పలువురు కీలక నేతలు హాజరుకానున్నారు. మరోవైపు, రాజ్యసభ ద్వారా పార్లమెంట్‌లో అడుగుపెట్టాలనుకున్న షర్మిలకు ఈసారి టికెట్ దక్కకపోవడంతో ఆమె అనుచరులు, కాంగ్రెస్ అభిమానులు తీవ్ర నిరాశకు లోనయ్యారు.

# గాన గంధర్వుడికి నిలువెత్తు నీరాజనం

మనమంతా భాషాభిమానంతో మెలగడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈటీవీలో ప్రసారమైన 'పాడుతా తీయగా' కార్యక్రమం ద్వారా బాలు వేలాదిమంది నూతన గాయనీగాయకులను వెలుగులోకి తీసుకురావడం సంగీత చరిత్రలోనే ఒక అద్భుతమని ప్రశంసించారు. కార్యక్రమంలో శాంతా బయోటెక్నిక్స్ ఛైర్మన్ డాక్టర్ కె.ఐ.వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. నిజానికి అందరూ బాలు పాటలు ఇష్టపడతారని, నేను ఆయన మాటనూ అభిమానిస్తానని అన్నారు. బాలు పాటలాగే మాటా అంతే లలితంగా ఉంటుందన్నారు. తండ్రి విగ్రహం ఏర్పాటు చేయాలనుకున్నప్పుడు.. తర్వాత నిర్వహణ ఎలా ఉంటుందోనని భయపడ్డామని, కానీ నెల్లూరులో విగ్రహం ఏర్పాటుతో పాటు, దాని నిర్వహణ బాధ్యతను వీపీఆర్ ఫౌండేషన్ తీసుకోవడం ఎంతో సంతోషాన్ని ఇస్తోందని బాలు కుమారుడు ఎస్పీ చరణ్ అన్నారు. కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి, డాక్టర్ ముద్దు కృష్ణారెడ్డి, సంగీత దర్శకులు ఎం.ఎం.కీరవాణి, మణిశర్మ, గాయకుడు మనో, గ్రోసు సుబ్బారావు, బాలసుబ్రహ్మణ్యం కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోజువారీ కార్యక్రమాలకు సైకిల్ వినియోగిద్దాం

పిలుపు మేరకు 'నా దేశం-నా బాధ్యత' నినాదాన్ని ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలి. ఇందులో భాగంగానే మహానాడును హైబ్రిడ్ విధానంలో నిర్వహించాం' అని తెలిపారు.

# చిన్నారుల్లో మానసిక లోపాలను గుర్తించేందుకు 'నవచేతన'

సూక్ష్మ చలన నైపుణ్యాలు, భాషా వికాసం, జ్ఞాన వికాసం, సామాజిక భావోద్వేగాల వృద్ధిని నవచేతన ద్వారా అంచనా వేస్తారు. లోపాలు గుర్తించి ముందస్తు జోక్యం ద్వారా సరిచేయవచ్చు. త్వరలో స్క్రీనింగ్ ప్రారంభించి వివరాలను తల్లిదండ్రులకు తెలియజేసి వారి మార్గదర్శకత్వంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటాం' అని మంత్రి వివరించారు.

# దేశభక్తి ఉన్న యువ నాయకులను తయారుచేస్తా

సమాచార సేకరణ కమిటీలను ఏర్పాటు చేశామని పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఇందులో ఒక పరిశీలకుడు, ముగ్గురు సీనియర్ నాయకులు, ప్రతి సంవత్సరం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో క్రమం తప్పకుండా పాల్గొన్న ముగ్గురు సాధకులతో మొత్తం ఏడుగురు ప్రధాన సభ్యులు ఉంటారన్నారు. వీరితో సమన్వయం చేస్తూ పనిచేసేలా 21 మంది సాధకులు ఉంటారని, ఈ కమిటీల్లో మహిళలకూ తగిన ప్రాధాన్యం కల్పించామని ఎక్స్‌లో గురువారం ప్రకటించారు. 'ఈ కమిటీలో ఉన్న సభ్యులకు ఎలాంటి నియామకాలు చేపట్టే అధికారం లేదు. వీరు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న జనసైనికుల వివరాలు సేకరించి నాకు సమర్పించాల్సి ఉంటుంది. ఈ సమాచారాన్ని సమగ్రంగా అధ్యయనం చేసి, ముఖ్య నాయకుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే పార్టీ బాధ్యతల కేటాయింపుపై తుది నిర్ణయం తీసుకుంటాం' అని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఈ సమాచారం ఆధారంగా 175 శాసనసభ నియోజకవర్గాల్లో పార్టీ కమిటీలు ఏర్పాటు కానున్నాయి.

# Su-57ను కలిసి రూపొందిద్దాం..
# భారత్‌కు పుతిన్ బిగ్ ఆఫర్

'అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్' (ఆమ్కా) ప్రస్తుతం అభివృద్ధి దశలో ఉంది. 2030 మధ్యలో వైమానిక దళంలో చేరొచ్చని తెలుస్తోంది.

భారత్-చైనా సంబంధాల్లో జోక్యం ఉండదు: పుతిన్

భారత్-చైనా సంబంధాల్లో తమ జోక్యం ఉండబోదని పుతిన్ స్పష్టం చేశారు. అలాగే ఆ రెండింటి మధ్య ఉన్న సరిహద్దు వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించుకుంటాయనే విశ్వాసాన్ని వ్యక్తంచేశారు. ఇక 2030లో తాను మరోసారి ఎన్నికల్లో పోటీ చేసే అంశంపై ఇప్పుడు మాట్లాడటం తొందరపాటే అవుతుందన్నారు. అప్పటికి తన ఆరోగ్యం ఎలా ఉంటుందో దేవుడికే తెలుసన్నారు. ప్రస్తుతం పరిష్కరించాల్సిన ఎన్నో అంశాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు.

# ఎమ్మెల్యే చొరవతో పశువులకు తాగునీటి సమస్య పరిష్కారం





(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, జూన్ 5)

మండల పరిధిలోని చల్లారెడ్డిపాలెం పంచాయతీ గ్రామాల్లో పశువుల తాగునీటి సమస్యను ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పరిష్కరించారు. మే, జూన్ నెలల్లో తీవ్ర ఎండల కారణంగా చెరువులు ఎండిపోవడంతో గేదెలకు తాగునీటి కొరత ఏర్పడిందని రైతులు గ్రామ టీడీపీ అధ్యక్షులు, కీర్తిపూర్ణ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కీర్తి పూర్ణ రైతులతో కలిసి ఎమ్మెల్యే మాలకొండయ్యను కలిసి సమస్య వివరించారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఉన్నతాధికారులతో మాట్లాడి నీటి విడుదలకు చర్యలు తీసుకున్నారు. నాయనపల్లి ఎత్తిపోతల పథకం ద్వారా విడుదలైన నీటిని చల్లారెడ్డిపాలెం, కటారిపాలెం, పొట్టి సుబ్బయ్యపాలెం, కొత్త పాలెం గ్రామాల మధ్య ఉన్న చెరువులు, కాలువలు, గుంటల్లోకి మళ్లించి పశువులకు తాగునీరు అందించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్యే కొండయ్య కు, వెంటనే స్పందించిన గ్రామ పార్టీ అధ్యక్షులు కీర్తి పూర్ణ కు కృతజ్ఞతలు తెలిపారు.

# సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ముత్తుముల





(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జూన్ 5)

కొమరోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై సమగ్రంగా చర్చించి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, విద్య, వైద్యం మరియు సంక్షేమ పథకాల అమలుపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు గ్రామ స్థాయిలో ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. మండల ప్రజల సంక్షేమం మరియు ప్రాంత అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# ఉలిచి గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 5)

ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా శుక్రవారం సాయంత్రం ఒంగోలు మండలం ఉలిచి గ్రామంలో తారకరామా ఎత్తిపోతల పథకం ఆవరణలో హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్, గుండ్లకమ్మ సామాజిక సాహిత్య సేవా సమాఖ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూర్వ ప్రకాశం జిల్లా కలెక్టర్ ఆంధ్ర ప్రదేశ్ హిందూ పరిరక్షణ ట్రస్ట్ చైర్మన్ దాసరి శ్రీనివాసులు పాల్గొన్నారు. మొదటిగా గ్రామంలో నూతనంగా ప్రతిష్టించిన శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహం వద్ద పూజలు చేశారు. అనంతరం ఈ సందర్భంగా దాసరి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ రోజున గుండ్లకమ్మ గుండ్లకమ్మ నది పుట్టిన గుండ్ల బ్రహ్మేశ్వరం నుంచి గుండాయ పాలెం వరకు ఉన్న ఏడు నియోజకవర్గాలలో మొక్కలు నాటడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఒంగోలు నియోజకవర్గంలోని ఉలిచి గ్రామంలో ఈ కార్యక్రమం చేపట్టామని చెప్పారు. సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ ఉలిచి గ్రామస్తులు ఐక్యంగా ఉండి సమాజ అభివృద్ధి కార్యక్రమాలలో ముందుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు చుంచు చలమయ్య, గుండ్లకమ్మ సామాజిక సాహిత్య సేవా సమాఖ్య అధ్యక్షుడు మండవ సుబ్బారావు, పి. సుధాకర్, చుంచు సింగయ్య, చుంచు రామాంజనేయులు, చుంచు వాసుబాబు, ఎర్రంనేని వెంకట శేషయ్య, ఎర్రంనేని నరసింహారావు మండవ సత్యనారాయణ, పోకూరి వెంకటేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం మొక్కలు నాటుదాం

## ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 5)



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం మొక్కలు నాటుదాం నీటిని సంరక్షిద్దాం ప్రకృతిని కాపాడుదామని ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈరోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మద్దిపాడు మండలం మల్లవరం గ్రామం గుండ్లకమ్మా ప్రాజెక్టు దగ్గర హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ మరియు శ్రీవారి వనం వారి ఆధ్వర్యంలో గుండ్లకమ్మా నది ఇరువైపుల మొక్కలు నాటిన సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి. ఎన్. విజయ్ కుమార్ , బీజేపీ నాయకులు మాజీ కలెక్టర్ దాసరి శ్రీనివాసరావు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే





విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రకృతి మనకు అమూల్యమైన వరం. స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన నీరు, పచ్చని చెట్లు మన జీవితానికి ఆధారం. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, సురక్షితమైన వాతావరణాన్ని అందించాలంటే నేడు మనం బాధ్యతాయుతంగా వ్యవహరించాలి అని ఎమ్మెల్యే అన్నారు.

**ఒక్క మొక్క నాటితే భవిష్యత్‌కు భరోసా ఇచ్చినట్లే...**

**పర్యావరణాన్ని పరిరక్షిద్దాం...** పచ్చదనాన్ని పెంపొందిద్దాం.ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బాటలు వేద్దాం. ఈ కార్యక్రమంలో మద్దిపాడు మండల అధ్యక్షులు ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు అడకా స్వాములు, మద్దిపాడు మండల సీనియర్ యువ నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పియస్ఆర్), మల్లవరం వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ మార్నేని రాఘవ, మదంపల్లి శ్రీనివాసరావు, తదితర మండల అధికారులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని ప్రతి ఒక్కరు కాపాడాలి



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జూన్ 5)

పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎంపీడీవో పి సుజాత అన్నారు. స్థానిక సచివాలయంలో శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సుజాత మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి దానిని సంరక్షించే బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. మొక్కలు పెంపకం వల్ల కాలుష్యాన్ని తగ్గించవచ్చని, భూగర్భ జలాలు కూడా మెరుగుపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సుధాకర్, మండవ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి నారాయణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మార్కాపురం ఆర్డీఓగా వెంకట శివరామిరెడ్డి నియామకం

## రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డిని కలిసిన గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జూన్ 5)

మార్కాపురం జిల్లా నూతన మార్కాపురం రెవెన్యూ డివిజన్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన యం వెంకట శివరామిరెడ్డిని తన కార్యాలయంలో శుక్రవారం గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా అధ్యక్షులు రంగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు అరిగేల వెంకట రామయ్య, జిల్లా నాయకులు బిజ్జం రాజశేఖర్‌రెడ్డి, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ అజయ్ కుమార్, నాయకులు సిరిగిరి వీరనారయణ, నీలి శంకర్, ఎడమ రంగస్వామి పాల్గొన్నారు.


ప్రకాశం

మార్కాపురం

బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
06.06.26 శనివారం




# హరితాంధ్రప్రదేశ్ లక్ష్య సాధనగా ముందుకు సాగాలి

## జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జూన్ 5)**

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములై హరితాంధ్రప్రదేశ్ లక్ష్య సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమానికి మార్కాపురం -తర్లుపాడు మెయిన్ రోడ్డు నుంచి కలెక్టరేట్ వరకు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులతో కలిసి సైకిల్ పై వచ్చి ఆమె కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని భావితరాలకు ఆస్తిగా అందించాలన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని పరిరక్షించాలన్నారు. భూ, జల,వాయు కాలుష్యంతో మానవాళికి ముప్పు వాటిల్లుతుందన్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం తగ్గించి కాలుష్యరహిత సమాజానికి పాటుపడాలన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి పచ్చదనాన్ని పెంచాలని సూచించారు. అంతకు ముందు అక్కడే అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విత్తన బంతుల తయారీ శిక్షణ కార్యక్రమంలో వీరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి, డీఎఫ్ఓ అబ్దుల్ రవూఫ్,బిజెపి జిల్లా అధ్యక్షుడు పివి కృష్ణారావు, ఇతర అటవీశాఖ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)

# పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

**జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ప్లాస్టిక్‌ను వినియోగించవద్దు కర్బన ఉద్గారాలను తగ్గించడానికి ప్రజలు కృషి చేయాలని కలెక్టర్ పిలుపు**

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూన్ 5)**

పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అటవీ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్రకాశం భవనంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యత నిర్వహిస్తామంటూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ పై కలెక్టర్ సంతకం చేశారు. అనంతరం ప్రకాశం భవనం నుంచి మినీ స్టేడియం వరకు అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. అవకాశం ఉన్నంతవరకు నడక, ప్రజా రవాణా వ్యవస్థ, కలిసి ఒకే వాహనంలో ప్రయాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ ను వినియోగించవద్దని, కర్బన ఉద్గారాలను తగ్గించడానికి ప్రజలందరూ కృషి చేయాలని కలెక్టర్ చెప్పారు. మొక్కల పెంపకానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ దిశగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గురుకుల పాఠశాలలు, కాలేజీలలో ' అనంత అరణ్య ' పేరుతో వనాల పెంపకాన్ని ప్రారంభించింది అన్నారు. మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతోపాటు భావి తరాలకు కూడా ఆరోగ్యకర వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఆర్ఓ మాధురి, డీఎఫ్ఓ వినోద్ కుమార్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ విజయ్ మోహన్, ఒంగోలు మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ రామ్ భూపాల్ రెడ్డి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, ఇతర అధికారులు, వావ్, ఐ.టీ.సీ., సార్డ్ స్వచ్ఛంద సంస్థలు, భగీరథ కెమికల్స్, మున్నంగి సీ ఫుడ్స్, జెసి బయోటిక్స్ పరిశ్రమల ప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. (తరువాయి 4లో...)











# మారిటైం ద్వారా రాష్ట్రానికి రూ.1.50 లక్షల కోట్లు పెట్టుబడులు

**త్వరలో రాష్ట్రంలో 4 గ్రీన్ ఫీల్డ్ పోర్టులు ప్రారంభం**
**సముద్ర తీర ప్రాంతాన్ని సద్వినియోగం చేసుకోవటంలో కూటమి ప్రభుత్వం ముందంజ**
**యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు**
**మారిటైమ్ బోర్డు కార్పొరేషన్ చైర్మన్ దామచర్ల సత్య నారాయణ వెల్లడి**

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూన్ 5)**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు సంవత్సరాల కాలంలో మారి టైం బోర్డు ద్వారా రాష్ట్రానికి సుమారు రూ. 1.50 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు మారి టైం బోర్డు కార్పొరేషన్ చైర్మన్ దామచర్ల సత్య నారాయణ పేర్కొన్నారు. ఒంగోలులోని దామచర్ల సత్య కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో గత రెండు సంవత్సరాల కాలంలో మారి టైం బోర్డు సాధించిన విజయాల గురించి మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంకాలములో గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. జగన్ ప్రభుత్వం గత ఐదు సంవత్సరాల (తరువాయి 4లో...)

# విద్యార్థినిని బెదిరించి రూ.8 లక్షల బంగారం కాజేసిన లెక్చరర్

**మీడియా సమావేశంలో డిఎస్పీ యు నాగరాజు**



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జూన్ 5)**

పట్టణంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో కెమిస్ట్రీ ఫ్యాకల్టీగా పనిచేస్తున్న కుందూరు రామాంజనేయరెడ్డి అనే వ్యక్తిని విద్యార్థిని వద్ద నుంచి బంగారు ఆభరణాలు బలవంతంగా అపహరించిన కేసులో మార్కాపురం పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పీ యు నాగరాజు కేసు వివరాలు వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం, నిందితుడు గత రెండు సంవత్సరాలుగా కళాశాలలో కెమిస్ట్రీ అధ్యాపకుడిగా పనిచేస్తూ, చదువులో సహాయం చేస్తానని, మార్కులు మెరుగుపరుస్తానని నమ్మబలికి ఓ విద్యార్థినితో సన్నిహితంగా వ్యవహరించాడు. ఈ క్రమంలో జనవరి 1న విద్యార్థిని ధరించిన బంగారు ఆభరణాలను పరిశీలిస్తానని చెప్పి స్టాఫ్ రూమ్‌లోకి తీసుకెళ్లి వాటిని బలవంతంగా స్వాధీనం చేసుకున్నాడన్నారు. అంతే కాకుండా ఈ విషయాన్ని బయటకు చెప్పినా, తల్లిదండ్రులకు తెలిపినా పరీక్షల్లో ఫెయిల్ చేయిస్తానని, అవసరమైతే ప్రాణహాని కలిగిస్తానని బెదిరించినట్లు విచారణలో వెల్లడైందన్నారు. భయంతో విద్యార్థిని కొంతకాలం ఈ విషయాన్ని గోప్యంగా ఉంచగా, తల్లిదండ్రుల ఒత్తిడితో జరిగిన విషయాన్ని వెల్లడించిందని తెలిపారు. విద్యార్థిని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మార్కాపురం పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి, జూన్ 4న నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 52.341 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకోగా, వాటి విలువ సుమారు రూ.8.32 లక్షలుగా గుర్తించారు. నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును వేగంగా ఛేదించిన డీఎస్పీ యు నాగరాజు, సీఐ ఎండికె అల్తాఫ్ హుస్సేన్, టౌన్ ఎస్ఐ పి విశ్వనాథరెడ్డితో పాటు దర్యాప్తు బృందాన్ని జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

# 12 కిలోమీటర్లు సైకిల్ తొక్కిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జూన్ 5)**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి 12 కిలోమీటర్లు సైకిల్ తొక్కారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి "ఇంధన భద్రత", ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తన సొంత వాహనాన్ని వీడి జవహర్ నగర్ లోని తన స్వగృహము నుండి కలెక్టరేట్ వరకు 6 కిలోమీటర్ల దూరం వేసవి మండుటెండలో సైకిల్‌ను స్వయంగా తొక్కారు. అనంతరం కలెక్టరేట్ నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక జరుగుతున్న మార్కాపురం పట్టణంలోని కంభం రోడ్ లో గవర్నమెంట్ హాస్పిటల్ ప్రక్కన ఉన్న శ్రీనివాస కళ్యాణమండపం వద్దకు తిరిగి 6 కిలోమీటర్లు దూరాన్ని చేరడానికి మండుటెండలో సైకిల్ తొక్కారు. మొత్తం 12 కిలోమీటర్ల దూరాన్ని ఎండను సైతం లెక్కచేయక సైకిల్ పై ప్రయాణించారు. అంతకుముందు కలెక్టరేట్‌కు వెళ్లే మార్గమధ్యంలో మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు కూడా ఎమ్మెల్యేతో కలిసి సైకిల్ ను స్వయంగా నడిపారు. అనంతరం ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా మార్కాపురం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో అటవీశాఖ పంపిణీ చేసిన మొక్కలు నాటారు. అనంతరం వారు సీడ్ బాల్స్‌ను స్వయంగా తయారు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని ప్రేమించాలని మొక్కలను వీలైనంత ఎక్కువ నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్లాస్టిక్ వ్యర్థాలకు దూరంగా ఉండాలని అధిక సంఖ్యలో మొక్కలు నాటాలని తద్వారా అధిక వర్షాలు పడతాయని తద్వారా పర్యావరణాన్ని రక్షించిన వారం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఫారెస్ట్ అధికారి, ఫారెస్ట్ అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## పర్యావరణ పరిరక్షణ అనేది ప్రాంతాలకు అతీతంగా ప్రతి ఒక్కరి బాధ్యత





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 5) పర్యావరణ పరిరక్షణ అనేది ప్రాంతాలకు అతీతంగా ప్రతి ఒక్కరి యొక్క బాధ్యత అని మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి మరియు తాత్కాలిక చైర్పర్సన్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ టి రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం ఒంగోలు పట్టణంలోని జిల్లా న్యాయస్థానం ఆవరణలో జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా న్యాయస్థానం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రకృతి పరమైన అనేక అనర్థాలకు పర్యావరణంలో సమతుల్యత దెబ్బతినడమే కారణమని ఈ సంవత్సరం వేసవికాలం ప్రత్యక్షంగా ప్రజల అనుభవిస్తున్న అధికమైన ఎండలకు కూడా పర్యావరణం మీద మనం చూపించే నిర్లక్ష్యమే కారణమని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని నిరంతరం పర్యవేక్షించి చెట్లు అయ్యే విధంగా పర్యవేక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తాత్కాలిక కార్యదర్శి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి వి పల్లవి పాల్గొన్నారు.

## మత్తు పదార్థులపై అవగాహన





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 5)
మండలంలోని కరేడు సెక్టార్ పరిధిలో గల బట్టీసోమయ్య పాలెం అంగన్వాడీ సెంటర్ నందు శుక్రవారం కిశోరి వికాసం కార్యక్రమం సిడిపిఓ మాధవి లత ఆదేశాల మేరకు సూపర్వైజర్ వి నాగలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా 11-18 సంవత్సరాల బాలురకు, బాలికలకు మత్తు పదార్థాలు, పొగాకు, మద్యం డ్రగ్స్ వంటి వాటి గురించి తెలియచేసారు. ఎవరైన పొగాకు, మద్యపానం, ఇతర మత్తు పదార్థాలు ఎవరైనా ఆఫర్ చేస్తే 'నో' అని చెప్పడం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండడం వలన మీకు ఉజ్వల భవిష్యత్తు, ఏకగ్రత పెరిగి విద్య, క్రీడలు, ఇతర రంగాలలో రాణించవచ్చున్నారు. 11-18 సంవత్సరల ఖాళీ సమయంలో క్రీడలు, పుస్తకపఠనం, సంగీతం, లేదా మీకు ఇష్టమైన కళల పై దృష్టి పెట్టాలి. ఆత్మ విశ్వాసం పెంచుకోవాలి. మనసులో భావాలను స్నేహితులతో లేదా కుటుంబ సభ్యులతో పంచుకోవాలి. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, పాల్గొన్నారు.

## ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన ఎమ్ శివ రామిరెడ్డి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం, జూన్ 5) మార్కాపురం రెవిన్యూ డివిజన్ అధికారి (ఆర్డీవో)గా ఎమ్ శివ రామిరెడ్డి శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇప్పటి వరకు మార్కాపురం జిల్లాకు డిఆర్వోగా పని చేశారు. తిరిగి ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎమ్ శివ రామిరెడ్డిని కార్యాలయ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలసి బొకే అందజేసి అభినందనలు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి





### కాలినడకన కలెక్టర్

జిల్లా పరిపాలన అధికారిగా ఉన్న కలెక్టర్ పర్యావరణ పరిరక్షణలోనూ స్ఫూర్తిగా నిలిచారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవము సందర్భంగా ప్రకాశం భవనంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనేందుకు తన క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ పి. రాజాబాబు నడుచుకుంటూ వచ్చారు. ఆఫీసు, మార్కెట్, ఇతర పనుల నిమిత్తం బయటకు వెళ్లేవారు వారంలో కనీసం ఒకసారైనా ఈ విధంగా నడుచుకుంటూ, లేదా సైకిల్ తొక్కుకుంటూ వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. దీనివలన గణనీయమైన స్థాయిలో ఇంధనాన్ని ఆదా చేయడంతో పాటు పర్యావరణానికి ఎంతో మేలు చేసిన వారవుతామని కలెక్టర్ అన్నారు.

## హరితాంధ్రప్రదేశ్ లక్ష్య సాధనగా ముందుకు సాగాలి







## మారిటైం ద్వారా రాష్ట్రానికి రూ.1.50 లక్షల కోట్లు పెట్టుబడులు

కాలంలో సుమారు రూ. 10 లక్షల కోట్లు అప్పు చేసిందన్నారు. రాష్ట్రంలో ఒక గ్రామంలో కూడా మౌలిక సదుపాయాలు కల్పించలేదన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోకి పరిశ్రమలు, పెట్టుబడులు వెలువెత్తుతున్నాయి అన్నారు. రాష్ట్రంలో గుజరాత్ తర్వాత అత్యధిక తీర ప్రాంతం కలిగిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. సుమారు 1,053 కిలోమీటర్ల తీర ప్రాంతం రాష్ట్రానికి ఉందన్నారు. 2014-19 సమయంలోనే చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో మారీ టైం బోర్డుకు బీజాలు నాటారన్నారు. అయితే ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వ హయాం కాలంలో మారి టైం కు కార్పొరేషన్ ఏర్పాటు చేశారే తప్ప ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడు మారి టైం కు అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. దీంతో ప్రస్తుతం నాలుగు గ్రీన్ ఫీల్డ్ పోర్టులు ప్రారంభానికి సిద్ధమయ్యాయి అన్నారు. రామాయపట్నం పోర్టు జగన్ హయాంలో 22% పనులు పూర్తయితే, కూటమి ప్రభుత్వ హాయం కాలంలో 50% పనులు పూర్తిచేసుకుని ప్రస్తుతం 75 శాతం పనులు పూర్తయ్యాయి అన్నారు. అలాగే మచిలీపట్నం పోర్టు ను జగన్ ప్రభుత్వం 30% పనులు పూర్తిచేస్తే కూటమి ప్రభుత్వం 45 శాతం పనులు పూర్తి చేసి ప్రస్తుతం 70 శాతం పనులు జరిగాయన్నారు. అలాగే మూలపేట్ పోర్టు పనులను జగన్ ప్రభుత్వం కేవలం 25 శాతం చేస్తే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 50 శాతం పనులు పూర్తి చేసింది అన్నారు. నాలుగు పోర్టులకు కలిపి రాష్ట్ర ప్రభుత్వం రూ. 20 వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. ఇవి పూర్తయితే రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు వచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు పెరిగే అవకాశం ఉందన్నారు. గ్రీన్ ఫీల్డ్ ఎనర్జీకి కాకినాడలో రూ. 83 వేల కోట్ల పెట్టుబడులతో భూమి పూజ జరిగినట్టు గుర్తు చేశారు. దుగ్గిరాజపట్నం వద్ద షిప్ బిల్డింగు రాబోతుందన్నారు. త్వరలో దీని నిర్మాణానికి భూమి పూజ జరగనున్నట్లు పేర్కొన్నారు. దీని ద్వారా రాష్ట్రంలో పదివేల మందికి ఉపాధి అవకాశాలు కలిగే అవకాశం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో ముందు ఉంది అన్నారు. యువనేత లోకేష్ ఇచ్చిన 20 లక్షల ఉద్యోగ అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అందుకుంటున్న అన్నారు. జువ్వల దీన్నే, నిజాంపట్నం, మచిలీపట్నం, ముప్పాడ వద్ద ఫిషింగ్ హార్బర్ పనులు 95% పూర్తయ్యాయి.

రెండవ విడతగా గోడగట్లపాలెం వద్ద ఫిషింగ్ హెర్బల్ కు రూ. 444 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి అన్నారు. అలాగే కొత్తపట్నం లోని పల్లెపాలెం వద్ద ఫిషింగ్ హార్బర్ కు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు కృషితో రూ. 445 కోట్లు నిధులు మంజూరయ్యాయి అన్నారు. వీటికోసం త్వరలో రూ. 800 కోట్లతో టెండర్లు పిలవడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో . విశాఖపట్నం రైల్వే జోన్ మంజూరైన తర్వాత రాష్ట్రంలో రైల్వే మార్గం ద్వారా, రోడ్డు కనెక్టివిటీ ద్వారా పరిశ్రమలు వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. త్వరలో అనకాపల్లి దగ్గర ఉన్న రాజంపేట, తొండవాడ, చింతపల్లి ప్రాంతాలలో ఫిష్ సెంటర్లో ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. కాకినాడ పోర్టు అభివృద్ధి కోసం రూ. 2,620 కోట్ల నిధులు రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తుందన్నారు.

త్వరలో ప్రకాశం జిల్లాలోని కందులూరు వద్ద జిందాల్ సంస్థ రూ. 1800 కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు తీసుకువస్తుందన్నారు. కూటమి ప్రభుత్వ హయాం కాలంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఉద్యోగ అవకాశాలు పెరిగే అవకాశం ఉందన్నారు.

## ప్రజా దర్బార్‌లో పాల్గొన్న ఎరిక్షన్ బాబు




(షణ్ముఖ వెలుగు, దోర్నాల, జూన్ 5)
దోర్నాల పట్టణంలోని పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో సమర్పించగా, వాటిని స్వయంగా పరిశీలించిన ఎరిక్షన్ బాబు తక్షణమే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సంప్రదించి, కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన వినతులపై కూడా వెంటనే చర్యలు తీసుకుని ప్రజలకు న్యాయం చేయాలని అధికారులను సూచించారు. ప్రతి వినతి పత్రాన్ని ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల అధ్యక్షులు షేక్ మహబూబ్, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొక్కలను సంరక్షించడమే ప్రతి ఒక్కరి లక్ష్యం

## వై పాలెం టిడిపి ఇన్చార్జి ఎరిక్షన్ బాబు

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జూన్ 5)
మొక్కలను పరిరక్షించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి ఎరిక్షన్ బాబు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దారవీడు మండలం, పెద్దారవీడు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మొక్కలు నాటారు. "మన గ్రామం-మన పర్యావరణం -- మన బాధ్యత" అనే నినాదంతో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఇన్చార్జి ఎ రిక్షన్ బాబు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని పచ్చనితోరణంగా చేస్తున్నాడు అన్నాడు. మొక్కలు పెంచడం వల్ల మనిషికి ఆరోగ్యకరమైన అలహాదకరమైన వాతావరణాన్ని ఇస్తుంది అన్నారు. అనంతరం జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన "నెట్ జీరో ఆరోగ్యకరమైన క్యాంపస్" కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, అనంత అరణ్య ప్లాంటేషన్ (అల్ట్రా హై దేన్సిటీ ప్లాంటేషన్ ) పథకంలో భాగంగా చేపట్టిన పిట్టింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ టిడిపి అధ్యక్షుడు మెట్టు శ్రీనివాసరెడ్డి, టిడిపి మండల మాజీ అధ్యక్షుడు గొట్టం శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు.జెడ్డా రవి, దండ వెంకటేశ్వర రెడ్డి, మాజీ సర్పంచులు ఆకుమళ్ళ శ్రీనివాసరెడ్డి, ఇండ్ల రామకృష్ణారెడ్డి, మండల సీనియర్ నాయకులు చింతగుంట్ల సుబ్బరామిరెడ్డి, దుగ్గెంపూడి కొండారెడ్డి, నియోజకవర్గ యువజన నాయకుడు ఆనెకార్ల శ్రీనివాసరెడ్డి, చింతగుంట్ల వెంకటేశ్వర రెడ్డి, ఏవో జాఫర్,ఉపాధి హామీ ఏపీవో సాంబశివరావు, అగ్రికల్చర్ ఏవో లక్ష్మీనారాయణ, వెలుగు ఏటీఎం , ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ మంత్రు నాయక్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్

## కాంస్య విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి పకడ్బందీ ముందస్తు భద్రతా ఏర్పాట్లు
## మార్కాపురం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు










**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 5)**

కనిగిరి పట్టణంలోని ఒంగోలు బస్టాండ్ నందు శనివారం జరగనున్న భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కాంశ్య విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి కేంద్ర ఆహార, శుద్ధి పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌తో పాటు పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరుకానున్న నేపథ్యంలో జిల్లా పోలీసు శాఖ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీతో పాటు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శుక్రవారం అక్కడ ప్రదేశాన్ని సందర్శించి ముందస్తు భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. విగ్రహ ఆవిష్కరణ ప్రదేశము, వేదిక పరిసరాలు, వీఐపీ రాకపోకల మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు, ట్రాఫిక్ మళ్లింపు ఏర్పాట్లు తదితర అంశాలను జిల్లా ఎస్పీ పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమానికి ఎక్కువ ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీఐపీల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, ప్రజల భద్రత మరియు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమ ప్రాంతంలో ప్రత్యేక తనిఖీలు, బందోబస్తు, అనుమానాస్పద వ్యక్తులు మరియు వస్తువులపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించి ప్రజలకు ముందస్తు సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రజలు కూడా పోలీసు శాఖకు సహకరించి, ట్రాఫిక్, భద్రతా సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, కనిగిరి ఇన్‌ఛార్జి డీఎస్పీ పి శ్రీధర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, కనిగిరి సీఐ యు శ్రీనివాసులు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

ఫొటో నెం. 25, 26

## పర్యావరణ పరిరక్షణే ధ్యేయం

(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, జూన్ 5)

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వేటపాలెంలో పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో గురువారం అవగాహన





కార్యక్రమం నిర్వహించారు. ఇంధన పొదుపు, నీటి సంరక్షణ, మొక్కల పెంపకం వల్ల భావితరాలకు కలిగే ప్రయోజనాలపై సంఘం అధ్యక్షుడు ప్రత్తి వెంకట సుబ్బారావు వివరించారు. నీటి, ఇంధన పొదుపు కార్యక్రమాలను సమర్థంగా అమలు చేసిన వారికి భారత్ ఫిల్లింగ్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అనంత భారత్ క్యాషూ ప్రొడక్ట్స్ అందించిన చేతి గుడ్డ సంచులను ప్రజలకు పంపిణీ చేశారు. అలాగే మహిళలకు మొక్కలు అందజేసి, తల్లిదండ్రుల పేరుతో వాటిని నాటాలని సంఘ సభ్యుడు నాగరాజు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గుడుమూటి శేఖర్‌బాబు, శరత్‌బాబు, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, రంగనాథ్ గుప్త, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ ఆధారిత బాలల స్క్రీనింగ్ పై అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ







**(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, జూన్ 5)**

వేటపాలెం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో 0-6 సంవత్సరాల వయస్సు గల పిల్లలపై ఏఐ (కృత్రిమ మేధస్సు) ఆధారిత స్క్రీనింగ్ నిర్వహణకు అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. సీడీపీఓ టి.ఝాన్సీ ఆధ్వర్యంలో దేశాయిపేట జెడ్పీహెచ్ఎస్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పిల్లల ఎదుగుదల, పోషకాహార స్థితి, అభివృద్ధి మైలురాళ్లు, ఆరోగ్య సమస్యలను ముందస్తుగా గుర్తించే విధానాలపై అవగాహన కల్పించారు. 'నవచేతన' యాప్ ద్వారా పిల్లల సమగ్ర అభివృద్ధిని అంచనా వేయడంతో పాటు 21 రకాల వైకల్య సంబంధిత సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించే అవకాశముందని వివరించారు. తొలి రోజు 50 శాతం అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ అందించగా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, వైద్యాధికారులు శిక్షణ ఇచ్చారు. చీరాల రూరల్ మండలం, మున్సిపాలిటీ పరిధి అంగన్‌వాడీ కార్యకర్తలకు ఈపురుపాలెం జెడ్పీహెచ్ఎస్‌లో శిక్షణ నిర్వహించారు.

# పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడిపై ఉంది

## పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య











**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 5)**

పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడిపై ఉందని పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య అన్నారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా దామచర్ల జనార్ధన్‌రావు ఆదేశాలతో నగర పార్టీ అధ్యక్షులు బండారు మదన్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవంలో భాగంగా నా దేశం - నా బాధ్యత అనే నినాదంతో ఒంగోలు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ మీదగా అద్దంకి బస్టాండ్ ఎన్టీరామారావు విగ్రహం నుండి పార్టీ కార్యాలయం వరకు సైకిల్ యాత్ర నిర్వహించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం పర్యావరణ కాపాడాలని, పెట్రోల్ వాడకాన్ని తగ్గించాలని ఉద్దేశంతో సైకిళ్లను నడపాలని అందులో భాగంగా ప్రజలకు అవగాహన కలిగించేందుకు సైకిల్ యాత్ర చేపట్టామని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆ మొక్కను పెంచినప్పుడే మనం పర్యావరణాన్ని కాపాడవచ్చు అని అందుకోసం ప్రతి ఒక్కరూ వారి ఇంటి వద్ద ఒక చెట్టు నాటి దానిని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాచగర్ల వెంకటరావు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ వైవి సుబ్బారావు, జిల్లా కార్యదర్శి కోటారి నాగేశ్వరరావు, బొడ్డపాటి వెంకట్, పల్లపోతు వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ తిప్పరపల్లి రవితేజ, అయ్యప్ప, పాలపర్తి లక్ష్మీనారాయణ, తూము సుబ్బారావు, గడ్డం ఆదినారాయణ, కోటపాటి కాశీరావు, పాలూరి వెంకటేశ్వరరెడ్డి, గోగినేని రామారావు, తంజావూరు శ్రీనివాసరావు, యాలటూరి రవి, తూము రాజేష్, గుంటూరు రాంబాబు, చిరంజీవి, మహిళా నాయకురాలు ఆర్ల వెంకటరత్నం, రావుల పద్మజ, ఈవీఎస్ లక్ష్మి, టి రమాదేవి, తదితర తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొన్నారు.





# ఏపీసీపీడీసీఎల్ డిస్కం అధ్యక్షుడిగా రాచగర్ల







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 5)**

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్-1104 మూడవ ఏపీ సీపీడీసీఎల్ డిస్కం జనరల్ కౌన్సిల్ సమావేశంలో జరిగిన ఎన్నికలలో డిస్కం అధ్యక్షుడిగా రాచగర్ల సంజీవరావు, డిస్కం కార్యదర్శిగా నందిగామ శర్మ, డిస్కం కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బొర్రా శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గణపతి విఎస్ఆర్‌కె ఎన్నికల అధికారిగా నిర్వహించగా రాష్ట్ర అధ్యక్షుడు వి దేవేందర్‌రెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఆర్ సంజీవరావు, అదనపు ప్రధాన కార్యదర్శులు ఎన్ శ్రీనివాసరావు, మల్లేశ్వరరెడ్డి, తదితర రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గణపతి విఎస్ఆర్‌కె మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, యూనియన్ బలోపేతం, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా యూనియన్‌ను మరింత బలోపేతం చేసేందుకు నూతన కమిటీ సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన నాయకులకు సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు, నాయకులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# పొదిలి మున్సిపల్ నూతన కమిషనర్‌గా ఆంజనేయులుకు ఎఫ్ఏసి బాధ్యతలు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 5)**

పొదిలి మున్సిపల్ నూతన కమిషనర్‌గా మార్కాపురం మున్సిపాలిటీ మేనేజర్‌గా పనిచేస్తున్న యు ఆంజనేయులుకు ఎఫ్ఏసి బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు ఇచ్చారు. ఒకటి, రెండు రోజుల్లో మున్సిపల్ కమిషనర్‌గా ఆయన బాధ్యతలు చేపడతున్నట్లు తెలియజేశారు.

# ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటిన ఏపీఓ రాంబాబు, స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ విజయ భాస్కర్





(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జూన్ 5)

ఉపాధి హామీ పథకము మరియు రిలయన్స్ ఫౌండేషన్, సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా కెల్లంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం రాంబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని, మొక్కలను నాటడం ద్వారా ఎండ తీవ్రతను తగ్గించుకోవచ్చని, మొక్కలను పెంచడం ద్వారా సకాలంలో వర్షాలు పడేవిధంగా మొక్కలు దోహద పడతాయని ప్రజలకు వివరించారు. రిలయన్స్ ఫౌండేషన్ మరియు సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ మండల కోఆర్డినేటర్ విజయ భాస్కర్ మాట్లాడుతూ రిలయన్స్ ఫౌండేషన్ , సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ వారు పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఎం బాలకోటయ్య, సొసైటీ డైరెక్టర్ రాచపూడి ఇస్సాక్, ఉపాధి శ్రామికులు, గ్రామస్తులు, ఫీల్డ్ అసిస్టెంట్ బి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# 3 సంవత్సరాల లోపు పిల్లల వివరాలు యాప్ ద్వారా నమోదు చేయాలి

## కొండపి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ సుశీల దేవి





(షణ్ముఖ వెలుగు, కొండపి, జూన్ 5)

కొండపి మండల లెవెల్ ఏఐ ఆధారిత ఈసిడి సున్నా నుంచి ఆరు సంవత్సరాల పిల్లల యొక్క ఈసిడి స్క్రీనింగ్ ట్రైనింగ్ కొండేపి గవర్నమెంట్ హై స్కూల్ శుక్రవారం జరిగింది. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిడిపిఓ బి సుశీల దేవి మాట్లాడుతూ నవచేతన అనగా మూడు సంవత్సరాల్లో పిల్లలను యాప్ ద్వారా ఎక్కించాలని తెలియజేశారు. సూపర్వైజర్ టి విక్టోరియా రాణి ప్రసంగిస్తూ ఆ చిన్నపిల్లల్లో వచ్చేటువంటి పుట్టుకతో వచ్చే పుట్టిన తర్వాత వచ్చేటువంటి కొన్ని లోపాలను ఈ యాప్ ద్వారా గుర్తించి, రాష్ట్రీయ బాలల స్వస్థ కార్యక్రమంకు రిఫర్ చేసి వారి భవిష్యత్తును కాపాడగలమన్నారు. సంబంధించిన ఆరు సంవత్సరాల పిల్లల వివరాలను ఆ యాప్‌లో ఎక్కించాలని తెలియజేశారు. డాక్టర్ ప్రియాంక ప్రసంగిస్తూ విటమిన్ డి లోపాలు గురించి వివరించారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లో అంగన్వాడీ కార్యకర్తలకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌కి ఆరోగ్య సిబ్బంది, సిహెచ్ఓ, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి









(షణ్ముఖ వెలుగు, ముండ్లమూరు, జూన్ 5)

పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన "అనంత అరణ్య" కార్యక్రమంలో భాగంగా దర్శి నియోజక వర్గం, ముండ్లమూరు మండల కేంద్రంలోని పిఎం శ్రీ ఏపి మోడల్ స్కూల్, జూనియర్ కాలేజి అవరణలో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మొక్కలు నాటడంతో పాటు మొక్కలు నాటేందుకు వీలుగా గుంతలు తవ్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకోవడం జరుగుచున్నదన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటం కోసం, పచ్చదనం పెంపొందేలా, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పుల ప్రభావాల తగ్గింపు, విద్యార్థులకు ఆరోగ్యకరమైన, హరిత వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో నెట్ జీరో హెల్త్ క్యాంపస్ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామీణాభివృద్ధి శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, అటవీ శాఖ మరియు సంబంధిత విద్యా శాఖల సమన్వయంతో ప్రభుత్వ నివాస పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు మరియు హాస్టల్ ప్రాంగణాలలో అమలు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యాసంస్థల ప్రాంగణాలను పచ్చదనంతో నింపడంతో పాటు విద్యార్థులలో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంపొందించడం, జీవ వైవిధ్యాన్ని సంరక్షించడం మరియు కార్బన్ ఉద్గారాలను తగ్గించడం ప్రధాన లక్ష్యాలుగా నిర్దేశించబడ్డాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సుమారు 0.25 ఎకరాల విస్తీర్ణంలో 1,625 మొక్కలతో అల్ట్రా హైడెన్సిటీ ప్లాంటేషన్ ఏర్పాటు తో పాటు మొక్కలను ఏడు పొరల పద్ధతిలో నాటడం ద్వారా తక్కువ స్థలంలో ఎక్కువ పచ్చదనాన్ని అభివృద్ధి చేయుటకు వీలుకలుగుతుందని కలెక్టర్ వివరించారు. జిల్లాలో మొత్తం 13 ప్రభుత్వ నివాస పాఠశాలలు మరియు హాస్టళ్లలో ఈ కార్యక్రమం అమలు చేయడం జరుచున్నదన్నారు. ఇందుకోసం సుమారు 21,125 మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం అమలు వలన విద్యాసంస్థల ప్రాంగణాలలో హరిత వాతావరణం అభివృద్ధి చెందడంతో పాటు విద్యార్థుల ఆరోగ్యం మరియు మానసిక శ్రేయస్సు మెరుగుపడుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల భాగస్వామ్యం పెరుగుతుందన్నారు. అలాగే కార్బన్ ఉద్గారాల తగ్గింపుకు దోహదం పడటం, జీవ వైవిధ్య సంరక్షణకు ప్రోత్సాహం లభిస్తుందన్నారు. భవిష్యత్ తరాలకు పర్యావరణ అనుకూలమైన విద్యా క్యాంపస్ లను అందించడంలో ఈ కార్యక్రమం ఎంతో దోహపడుతుందన్నారు. దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి డా గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతు, ఈ రోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జారుగుచున్నదన్నారు. పరిసరాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మనం పీల్చే గాలి, మనం తాగే నీరు, మన పరిసరాలు స్వచ్ఛంగా ఉన్నప్పుడే మన ఆరోగ్యమైన జీవనం సాగించేందుకు వీలౌతుందన్నారు. అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రతి ఒక్కరూ తగ్గించండం అలవర్చుకోవాలన్నారు. మొక్కలు నాటడమే కాకుండా ఆ మొక్కల సంరక్షణ బాధ్యత తీసుకున్నప్పుడే మొక్కలు నాటే కార్యక్రమానికి సార్థకత కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా అందరిచే ప్రపంచ పర్యావరణ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి సివి రేణుక, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, అద్దంకి డివిజన్ ఎపిడి రవి కుమార్, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కడపలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

## లలితాదేవి ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటిన మున్సిపల్ కమిషనర్, బీజేపీ నేతలు

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జూన్ 5)



ప్రకృతి మనకు ప్రసాదించిన అమూల్యమైన వరమని, స్వచ్ఛమైన గాలి, నీరు, నేల మరియు జీవవైవిధ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్క పౌరుని కనీస బాధ్యత అని పలువురు ప్రముఖులు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కడప నగరంలోని లలితాదేవి అమ్మవారి దేవాలయం ప్రాంగణంలో ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కడప మున్సిపల్ కమిషనర్ రాకేష్ చంద్ర ముఖ్య అతిథిగా హాజరై, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం, అడవుల నరికివేత మరియు నీటి కొరత వంటి సమస్యలు తీవ్రమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని ఎదుర్కోవడానికి ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు.

**పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడాలి**

ఇంటికో మొక్క : ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కనైనా నాటి, దానిని బాధ్యతగా సంరక్షించాలి. అమ్మ పేరుతో ఒక మొక్క': ఈ ప్రత్యేక నినాదంతో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, పర్యావరణ హిత వస్తువులను మాత్రమే ఉపయోగించాలి. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకుంటూ అడవులు, చెరువులు, సహజ వనరులను కాపాడుకోవాలి. ఈ పర్యావరణ మహోత్సవ కార్యక్రమంలో కడప జిల్లా ఎన్‌డబ్ల్యూసి ఛైర్మన్ బత్తల పవన్ కుమార్, మాజీ జిల్లా అధ్యక్షులు, సీనియర్ నాయకులు శ్రీనాథ్‌రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు అన్నపురెడ్డి అశోక్ కుమార్‌రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు ఓబులేసు, జిల్లా కార్యాలయ కార్యదర్శి సాయి ఈశ్వర్, ఎస్సీ మోర్చా జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ హరీష్‌లతో పాటు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విశ్రాంత ఉద్యోగ సంఘ కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, జూన్ 5)

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బేస్తవారిపేట మండల విశ్రాంత ఉద్యోగ సంఘ కార్యాలయంలో పది మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి రమణరెడ్డి, మండల అధ్యక్షులు చేగిరెడ్డి కోటారెడ్డి, కార్యదర్శి చిన్న వెంకటరామయ్య, ఉపాధ్యక్షులు జలపాటి వెంకటేశ్వర్లు, కార్యనిర్వాహక కార్యదర్శి తిరుపతయ్య, కార్యవర్గ సభ్యులు విద్యం లక్ష్మి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మెప్మాలో బోగస్ రుణాల పై విజిలెన్స్ విచారణ జరిపించాలి



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జూన్ 5)

పట్టణంలోని మెప్మాలో బోగస్ లోన్లు చేశారని ఇటీవల వార్త కథనాలు వచ్చిన నేపథ్యంలో బోగస్ లోన్లు పై విజిలెన్స్ కమిటీ విచారణను తక్షణమే వేయాలని నియోజకవర్గ జై భీమ్ రావు భారత్ పార్టీ ఇంచార్జ్ హేబెలు శుక్రవారం అద్దంకిలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ రాజా బాబుకు అర్జీ ఇచ్చారు. ఈ సందర్భంగా వచ్చిన ఫిర్యాదు మేరకు తక్షణమే తగు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం హేబేలు మీడియాతో మాట్లాడుతూ కందుకూరు చెందిన ప్రాంతం వారి పేర్లతో అద్దంకిలో రుణాలు ఇప్పించినట్లు తెలిపారు. ఇందుకు బాధ్యులైన మెప్మా అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజాబాబు ను కోరినట్లు హేబేలు పేర్కొన్నారు. అలాగే గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనుల్లో భద్రత ప్రమాణాలు పాటించడం లేదని కలెక్టర్ కు మరో అర్జీ ఇచ్చినట్లు హేబేలు చెప్పారు. భద్రత ప్రమాణాలు పాటించకపోవడంతో చాలామంది మరణాల పాలవుతున్నారని ఆయన తెలియజేశారు.

# 600 కుటుంబాల నిషేధిత భూ సమస్యకు పరిష్కారం








**ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజల వద్దకు యంత్రాంగం**
**ప్రజలకు, ప్రభుత్వానికి అధికారులే వారధిగా ఉండాలి**
**ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**





(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జూన్ 5)

ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం పెంచుతూ, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నియోజక వర్గ స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ విశేష ఫలితాలను ఇస్తోందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం అద్దంకి ఆర్డీఓ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన నియోజక వర్గ ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి లతో కలిసి పాల్గొని ప్రజల నుండి వినతులను స్వీకరించడంతో పాటు వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా జె పంగులూరు మండలంలోని 7 కుటుంబాలకు చెందిన భూమిని అలాగే అద్దంకి పట్టణంలోని 600 కుటుంబాలకు చెందిన స్థలాలను 22ఏ నుండి తొలగిస్తూ జారీ చేసిన ఉత్తర్వులు మంత్రి, సంబంధిత లబ్దిదారులకు అందచేశారు. ఈ సంధర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమమునకు సంబంధించి జిల్లాలో ప్రతి అసెంబ్లీ నియోజికవర్గములో ప్రతి శుక్రవారం రోజు " 1 నియోజకవర్గము, 4 పర్యటనలు" కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే అద్దంకి నియోజక వర్గ పరిధిలోని సంతమాగులూరు మండల కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని తొలి వారం నిర్వహించగా, రెండో వారం శుక్రవారం అద్దంకి పట్టణంలో నిర్వహించుకోవడం జరుగుచున్నదన్నారు. కొన్ని సంవత్సరాలుగా నెలకొని ఉన్న భూ సమస్యలను చాలా వరకు పరిష్కారం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అందులో భాగంగానే అద్దంకి పట్టణంలోని 600 కుటుంబాలకు చెందిన స్థలాలను 22ఏ నుండి తొలగించి, అమ్ముకునేందుకువీలుగా వారికి పూర్తి హక్కులను కల్పించడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ నియోజక వర్గ పరిధిలో సంతమాగులూరు, అద్దంకిలలో జరిగిన నియోజక వర్గ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలలో ఎన్ని పరిష్కరించారు, ఇంకా ఎన్ని పరిష్కరించాలి, పూర్తి వివరాలు అందచేయాలని ఈ సందర్భంగా మంత్రి అధికారులను ఆదేశించారు. నేడు స్వీకరించిన అర్జీలకు సంబంధించి పరిష్కారానికి తీసుకున్న చర్యలను వచ్చే సమావేశం నాటికి పూర్తి స్థాయి నివేదికలతో అధికారులు హాజరు కావాల్సి ఉందన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుచున్నదని, అందుకనుగుణంగా ముందస్తుగానే డిమాండ్ ను బట్టి భూమిని గుర్తించి సిద్ధంగా ఉంచుకోవాలని మంత్రి, అధికారులను ఆదేశించారు. ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ ద్వారా జరిగే పనులకు సంబంధించి సంబంధిత కాంట్రాక్టర్స్ తవ్విన రోడ్లను పూర్తి స్థాయిలో పూడ్చకుండా వెళ్ళి పోవడం జరుగుచున్నదని, దీని పై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. నియోజక వర్గ స్థాయిలో జరిగే నాలుగు విడతలు పి జి ఆర్ ఎస్ కార్యక్రమాలు ముగింపు నాటికి నూరు శాతం అర్జీలు పరిష్కరించేలా అధికారులు కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రి, అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఉన్న సమస్యలకు అక్కడిక్కడే పరిష్కారించబడేలా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం జిల్లాలో "ఒక నెల-ఒక గ్రామం-నాలుగు సందర్శనలు" కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో ప్రజా సమస్యలు పరిష్కరించునేందుకు దోహద పడుతుందన్నారు. గ్రామ ప్రజలు నేరుగా అధికారులను కలుసుకుని తమ సమస్యలు పరిష్కరించుకునే ఇదో చక్కని వేధికని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజల నుంచి అందిన అర్జీలను పారదర్శకంగా, వేగంగా పరిష్కరించాలని, గ్రామ స్థాయిలో సమస్యలకు అధిక ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన అర్జీలను పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల్లో నమోదైన దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీదారులు సంతృప్తి స్థాయిని పెంచేలా తగిన పరిష్కార నివేదికలు ఇవ్వాలన్నారు. సంతమాగులూరులో సుమారు 250 దరఖాస్తులు రావడం జరిగిందని, అలాగే అద్దంకిలో జరిగిన కార్యక్రమంలో 170 దరఖాస్తులు రావడం జరిగిందని, వచ్చేవారం జరిగే కార్యక్రమం నాటికి ఈ అర్జీల పరిష్కారానికి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి మాధురి, అద్దంకి ఆర్డీఓ విజయ జ్యోతి, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిపిఓ వేంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన పోలీస్ చిల్డ్రన్ సమ్మర్ స్పోర్ట్స్, గేమ్స్ కోచింగ్ క్యాంప్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 5)

**క్రీడలు, వినోదం, సంస్కృతిక కార్యక్రమాలతో**
**సందడిగా ముగిసిన సమ్మర్ క్యాంప్**
**చిన్నారులు వారి బాల్య దశ నుండే**
**బంగారు భవిత వైపు అడుగులు వెయ్యాలి**



జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు నిర్వహించిన చిల్డ్రన్ సమ్మర్ స్పోర్ట్స్ , గేమ్స్ కోచింగ్ క్యాంపు ముగింపు వేడుకలు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఏఆర్ డీఎస్పీ కె శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు హాజరైన వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఏఆర్ డీఎస్పీ మాట్లాడుతూ సమ్మర్ క్యాంపులో చిన్నారులకు ఆహ్లాదకరమైన క్రీడా వాతావరణంలో వివిధ రకాల జట్టు క్రీడలు, వ్యక్తిగత క్రీడలు, టీమ్ బిల్డింగ్ గేమ్స్, ఫిట్‌నెస్ కార్యక్రమాలు, ఇతర శారీరక విద్యా కార్యకలాపాల్లో శిక్షణ ఇవ్వటం జరిగిందన్నారు. ఈ క్యాంపు ద్వారా చిన్నారుల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక నైపుణ్యాలు, జట్టు భావన, స్నేహపూర్వకత వంటి విలువలు పెంపొందడంతో పాటు ఆత్మవిశ్వాసం కూడా మెరుగుపడిందని పేర్కొన్నారు. అలాగే, విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ నిరంతరం కొత్త విషయాలు నేర్చుకునే తత్వాన్ని అలవర్చుకోవాలని, ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, గురువులు, పెద్దలు చెప్పే మంచి విషయాలను ఆచరిస్తూ విద్యలో రాణించి, ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షించారు. అనంతరం ఈ సమ్మర్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కోచింగ్ క్యాంపులో నిర్వహించిన ఫుట్ బాల్, టగ్ ఆఫ్ వార్, రన్నింగ్, క్రికెట్, వాలీబాల్, లగోరి, ఖోఖో పోటీల్లో విజేతలుగా నిలిచిన చిన్నారులకు డిఎస్పీ మెమెంటోస్, సర్టిఫికెట్స్ అందజేశారు. క్యాంప్ విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన పోలీస్ అధికారులను, హెడ్ కానిస్టేబుల్ రాజేంద్ర, పిఈటి విద్యార్థులను డిఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమణ ప్రసాదు, సురేష్, సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.








# భక్తి శ్రద్ధలతో శ్రీ వారి ఆస్థానం శ్రీగిరిలో శాస్త్రోక్తంగా శ్రవణా నక్షత్ర పూజలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 5)

శ్రీవారి జన్మ నక్షత్రమైన శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని శుక్ర వారం సాయంత్రం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీగిరి దేవస్థానం అర్చకులు వేద పండితులు శ్రీవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. నాద నీరాజనం, చతుర్వేద పారాయణ, విష్ణు సహస్ర నామ పారాయణతో పాటు భారత భాగవత భగవద్గీత రామాయణ శ్లోకాలను పద్యాలను గానం చేసారు. గాయని బొల్లాపల్లి ఫణిదీప్తి అన్నమయ్య సంకీర్తనలను మృదు మధురంగా ఆలపించి భక్తులను అలరించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి, తదితరులు పర్యవేక్షించారు. శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందచేశారు. ప్రతి ఆదివారం ఉదయం 9.30 గంటలకు శ్రీగిరి దేవస్థానం గో క్షేత్ర భవన్‌లో చిన్మయ మిషన్ తోడ్పాటుతో నిర్వహిస్తున్న శ్రీగిరి చిన్మయ బాలవిహార్ శిక్షణా తరగతులలో పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి కోరారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రీజియన్ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు అత్యంత కీలకంగా వ్యవహరించాలి

**మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 5)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో మార్కాపురం నియోజకవర్గంలోని తెలుగుదేశంపార్టీ కీలక నాయకులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి దిశానిర్దేశం చేస్తూ ఈ నెల 15వ తారీకు నుండి జరిగే స్పెషల్ ఇంటెన్సీవ్ రీజియన్ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, పార్టీ నియమించిన అత్యంత చురుకుగా వ్యవహరించాలన్నారు. ఓట్ల వెరిఫికేషన్ చేసేటప్పుడు ఓటర్ లిస్ట్ తమ దగ్గర ఉంచుకొని వెరిఫికేషన్ జాగ్రత్తగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ఇన్చార్జిలను నియమించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, అత్యంత కీలక నేతలు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్, సిఎన్జి గ్యాస్ ధరల పెంపుకు నిరసనగా 9న రాస్తారోకో

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 5)

పెట్రోల్, డీజిల్, సిఎన్జి గ్యాస్ ధరల పెంపుకు నిరసనగా ఈ నెల 9వ తేదీ వామపక్షాల ఆధ్వర్యంలో జరుగు రాస్తారోకోను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యం రమేష్ అన్నారు. శుక్రవారం వామపక్షాల ఆధ్వర్యంలో జరుగు రాస్తారోకో జరప్రదంచేయాలని స్థానిక విశ్వనాపురంలో కరపత్రాల ఆవిష్కరణ, ప్రచారం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమెరికా ఐరాన్ యుద్ధం సాకుతో పెట్రోల్ డీజిల్ ధరలను నాలుగు సార్లు పెంచి పేద, మధ్యతరగతిపై బారాలు మోపడం దుర్మార్గమన్నారు. రష్యా, ఇరాన్ నుండి అతి తక్కువ ధరకు ముడి చమురు దిగుమతికి అవకాశం ఉన్న అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గి మోడీ ప్రభుత్వం ఆ దేశ కంపెనీల నుంచి అధిక మొత్తాలకు ముడి చమురు కొనుగోలు చేయడంతో పాటు కార్పోరేట్ల లాభాపేక్ష ధరల పెరుగుదలకు కారణమన్నారు. 2014లో మోడీ ప్రభుత్వం అధికారంలో వచ్చేనాటికి బ్యారేల్ ధర 105 డాలర్లు ఉండగా పెట్రోల్ 65 డీజిల్ 56 రూపాయలుగా ఉందన్నారు. ఈ మధ్యకాలంలో ఆటుపోట్లకు గురైనా ఇటీవల మండిచమురు ధర 95 డాలర్లు ఉండగా పెట్రోల్ డీజిల్ ధరలు 80 శాతంకిపైగా పెరిగింది అన్నారు. శుద్ధి చేసిన పెట్రోల్ వ్యయం 45 రూపాయలు కాగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులు, చమురు కంపెనీల లాభాలు కలిపి లీటరుకు 70 రూపాయలు పైగా వసూలు చేస్తున్నారని విమర్శించారు. ఈ పెరుగుదలతో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి రవాణా చార్జీలు పెరిగి సామాన్యుడి బతుకు దర్భరం అయింది అన్నారు. మరోవైపు వీటి ప్రభావంతో రైతులు ఉపయోగించే ఎరువుల ధరలు పెరిగి అన్నదాతలపై మరింత ఆర్థిక భారం పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలోని కృష్ణా గోదావరి బేసిన్ లో ముడిచమురు పుష్కలంగా ఉన్న వాటిని ప్రైవేట్ కంపెనీలకు కట్టబెట్టగా, వారు బయట అధిక ధరలు అమ్ముకుంటున్నారన్నారు. కేజీ గ్యాస్ లో సగం వాటా ఆంధ్రకి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సామాన్యుల ఉపయోగించి పెట్రోల్ డీజిల్ సిఎన్జి పై అధిక బాలాలు మోపుతూ సంపన్నులు ఉపయోగించే విమాన ఇంధన చార్జీలు తగ్గిండే మోడీ ఎవరి ప్రయోజనాలకోసం పని చేస్తున్నారో అర్థమవుతుందన్నారు. మరో వైపు కార్పోరేట్ కంపెనీలకు గత 12 సంవత్సరాలకాలంలో ఎగుమతి ప్రోత్సాహకాలు, రాయితీలు, రుణమాఫీల రూపంలో 71 లక్షల కోట్ల లబ్ధి చేకూర్చారన్నారు. ఇదే కాలంలో పెట్రోల్ డీజిల్ ధరల రూపంలో 65 లక్షల కోట్లు సామాన్యుల నుండి గుంజారన్నారు. సామ్రాజ్యవాద అమెరికా ఒత్తిళ్ళకు లొంగి కార్పోరేట్ల లాభాల కోసం ధరలు పెంచుతున్నారు తప్ప నిజంగా బారాలు వేయాల్సిన అవసరంలేదన్నారు. సిపిఎం మార్కాపురం జిల్లా నాయకులు గుమ్మా బాలనాగయ్య మాట్లాడుతూ రైతాంగం తమ పండించిన పంట గిట్టుబాటు ధర లేక పొగాకు రైతులు ఆందోళనలో ఉన్నారన్నారు. పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఎస్టిసి, మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయించాలని డిమాండ్ చేశారు. సిపిఎం పొదిలి ప్రాంతీయ కమిటీ కన్వీనర్ పి బాల నర్సయ్య మాట్లాడుతూ పొదిలి పట్టణంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని నీటి అందరికీ ప్రభుత్వాలు ఎటువంటి చర్య తీసుకోవడం లేదన్నారు. పొదిలి కేంద్రంగా ట్రాఫిక్ ఇతర సమస్యలు ప్రజలకు ఇబ్బందికరంగా మారాయని ప్రజా సమస్యల పరిష్కారంలో నాయకులు విఫలమవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నర్రా వెంకటేశ్వరరెడ్డి, సిఐటియు పొదిలి మండల కార్యదర్శి కోటేశ్వరరావు, సిఐటియు నాయకులు ప్రభుదాస్, తదితరులు పాల్గొన్నారు.



# వీరేపల్లి గ్రామంలో కిశోర వికాసం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 5)

మండలంలోని వీరేపల్లి ఎస్సీ సెంటర్ నందు గల అంగనవాడి సెంటర్ నందు శుక్రవారం కిషోర్ వికాసం కార్యక్రమం సిడిపిఓ మాధవి లత ఆదేశాల మేరకు సూపర్వైజర్ రమాదేవి ఈ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా 11 నుంచి 18 సంవత్సరాలు మత్తు పదార్థాలు పొగాకు మద్యం డ్రగ్స్ వంటి గురించి తెలియజేశాము. ఎవరైనా పొగాకు మద్యపానం మరియు ఇతర మత్తు పదార్థాలు ఎవరైనా ఆఫర్ చేస్తే నో అని చెప్పడము, మత్తు పదార్థాలకు దూరంగా ఉండటం వలన మీకు ఉజ్వల భవిష్యత్తు ఏకాగ్రత పెరిగే విద్యార్థి క్రీడలను మరియు ఇతర రంగాల్లో రాణించగలరని వివరించడం జరిగింది. ఆటలు పాటలు 11 నుండి 18 వారు ఖాళీ సమయంలో క్రీడలు పుస్తకాలు సంగీతం లేదా మీకు ఇష్టమైన కళలు పై ఏదైతే దృష్టి ఉంటుందో దానిపైన పెట్టి ఎక్కువగా ఫోన్లు చూడకుండా ఈ కలల పైన దృష్టి పెట్టి మీ ఆరోగ్యాన్ని మీ శారీరిక దృఢత్వాన్ని పెంచుకోవాలని చెప్పడం జరిగింది. అలానే చదువులు యందు ఈ 11 నుంచి 18 సంవత్సరాల లోనే చదువులేరు ఆసక్తి ఎక్కువగా పెంచి వారు ఏవైతే చదవాలి ఏవైతే నేర్చుకోవాలనే దానిమీద ఆసక్తి ఎక్కువగా పెట్టుకుని వాళ్ళ ఆరోగ్యాన్ని కాపాడుకొని మంచి ఆహారం తింటూ మంచిగా ఎదిగి బాగా చదువుకోవాలి, చదువుతారని ఆశిస్తూ వాళ్లకి ఈ మీటింగ్‌లో ఉన్న సారాంశం అంత కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పద్మావతి, కళ్యాణి, నాగరాజు, ప్రశాంతి, తదితరులు హాజరయ్యారు.

# 7న పొదిలి యూనిట్ గాండ్ల సంఘ కార్యవర్గ సమావేశం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 5)

ఆదివారం పొదిలి యూనిట్ అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘ కార్యవర్గ సమావేశం స్థానిక ఎన్జీవోహోమ్‌లో ఉదయం 10 గంటల నుండి నిర్వహించబడుతుందని పొదిలి యూనిట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు, దాసరి గురుస్వామిలు ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యవర్గ సమావేశం నందు ఈ విద్యా సంవత్సరంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఇంటర్మీడియట్, పదవ తరగతి నందు ఉత్తమ ఫలితాలు సాధించిన గాండ్ల సామాజిక విద్యార్థిని, విద్యార్థులను సత్కరించి మెమొంటోలు అందజేయబడునని తెలిపారు. ఈ కార్యవర్గ సమావే కార్యవర్గ సభ్యులు, గాండ్ల సామాజిక వర్గ ప్రజలు కుటుంబ సమేతంగా హాజరుకావాలని కోరారు.

# ఈతకు వెళ్లి మృతి చెందిన వారి కుటుంబాలను పరారమర్శించిన టిడిపి నేతలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 5)

నగర పరిధిలోని 18వ డివిజన్ చెరుకుంపాలెం గ్రామంలో గురువారం నలుగురు చిన్నారులు సరదాగా ఈతకు వెళ్లి మృతి చెందటం దిగ్భ్రాంతికి గురిచేసిందని పిడిసిసి బ్యాంక్ చైర్మన్, ఏఎంసీ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, రాచగర్ల వెంకట్రావు అన్నారు. చెరుకుంపాలెంకి చెందిన నలుగురు చిన్నారులు మృతి చెందిన





సంఘటన అందరికీ తెలిసిందే. మృతదేహాలను ఒంగోలు రిమ్స్‌కు పోస్టుమార్టం కోసం తరలించారు. వారి మృతదేహాలను తెలుగుదేశం పార్టీ తరపున సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు అందుబాటులో లేని కారణంగా ప్రజా ప్రతినిధులుగా, పార్టీ ప్రతినిధులుగా వారి కుటుంబాలను పరామర్శించడం జరిగిందన్నారు. చిన్నారుల మృతి తీరని లోటు అని అన్నారు. దామచర్ల జనార్ధన్‌రావు ఆదేశానుసారం మృతుల కుటుంబ సభ్యులకు కొంత ఓదార్పు ఇవ్వడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే జనార్ధన్ వచ్చిన తర్వాత వారి కుటుంబాలను స్వయంగా పరామర్శించి భరోసా కల్పిస్తామని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢసానుభూతి తెలియజేస్తున్నామని తెలిపారు. వేసవి సెలవులలో చిన్నపిల్లలు ఎక్కడ ఉన్నారు, ఏమిటి అనేది తల్లిదండ్రులు పరిశీలించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. వేసవి సెలవుల్లో చిన్నపిల్లలు సరదాగా ఈత కోసమని చెరువులు వద్దకు వెళుతుంటారని తల్లిదండ్రులు వారు నివారించాల్సిన బాధ్యత ఉందని మరొకసారి ఇలాంటి ప్రమాదాలు జరగకుండ తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని అన్నారు. మృతదేహాలను సందర్శించిన వారిలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు బండారు మదన్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ నిడమానూరు రమేష్, సూపర్ బజార్ చైర్మన్ పల్లపోతు వెంకటేశ్వర్లు, బొడ్డపాటి వెంకట్, చెరుకుంపాలెం డివిజన్ అధ్యక్షులు రోశయ్య, ఆర్ఎంపి వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

# ఏపి ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల దాసును కలిసిన పెద్దారవీడు మండల దళిత నాయకులు




(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జూన్ 5)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల దాసు నంద్యాల జిల్లా ఆత్మకూర్ ఫీల్డ్ విజిట్ చేసుకొని తిరుగు విజయవాడ ప్రయాణంలో శుక్రవారం ఉదయం మార్కాపురం జిల్లా పెద్దారవీడు మండలం కుంట జంక్షన్ లో కొద్దిసేపు ఆగి ఎర్రగొండపాలెం నియోజకవర్గ దళిత నాయకులు లింగాల అబ్రహం, ఉప్పలపాటి చిన్న యేసు, కొంగలేటి అనిల్ కుమార్, బలుసు పాటి దానం ,వివిధ గ్రామాల నుంచి వచ్చిన దళిత నాయకులు శాలువాలతో పూలమాలతో సన్మానించడమైనది. ఎస్సీ కమిషన్ సభ్యులు దాసు తో ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగాల అబ్రహం మాట్లాడుతూ నియోజకవర్గ భూ సమస్యల పై మరి ఇతర సమస్యలపై చర్చించడమైనది. దాసు మాట్లాడుతూ ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్‌తో చర్చించి త్వరలో ఈ నెలాఖరులో మార్కాపురం జిల్లా స్థాయి ఎస్సీ కమిషన్ తరపున రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేస్తామని, అప్పుడు అన్ని డిపార్ట్మెంటల్ అధికారులు జిల్లా కలెక్టర్ సమక్షంలో జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం అతి త్వరలో జరుగుతుందన్నారు.

# పెదగంజాంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జూన్ 5)

భవిష్యత్ తరాలకు సురక్షితమైన వాతావరణాన్ని అందించడానికి ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, చెట్లను సంరక్షించడం మరియు పర్యావరణానికి హాని కలిగించే అంశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల తహశీల్దార్ జే.ప్రభాకరరావు అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పెదగంజాం గ్రామ పంచాయతీ నందు గ్రామ ప్రత్యేక అధికారి జే.ప్రభాకరరావు అధ్యక్షతన సెక్రటరీ ప్రసున్న పర్యవేక్షణలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇండ్లలో రెండు మొక్కలు తప్పనిసరిగా నాటలని, ప్లాస్టిక్ నిషేధంచేయాలని కోరారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ , తహసీల్దార్ జె. ప్రభాకర రావు, పంచాయతీ కార్యదర్శి ప్రసున్న, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.




On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# పోరుమామిళ్ల ప్రభుత్వ ఆస్పత్రిలో అమ్మ పేరుతో ఒక మొక్క

## కార్యక్రమంలో బద్వేల్ ఏఎంసి చైర్‌పర్సన్ నారిశెట్టి సుప్రజ

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జూన్ 5)

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న "అమ్మ పేరుతో ఒక మొక్క" కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో బీజేపీ, టీడీపీ, జనసేన కుటుంబ సభ్యులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. మనకు జన్మనిచ్చిన తల్లి పేరుతో ఒక మొక్కను నాటి, దాన్ని ప్రాణప్రదంగా సంరక్షించడం మన కనీస ధర్మం. ఈరోజు మనం నాటే ఒక్కొక్క మొక్క రేపటి మన పిల్లల భవిష్యత్తుకు ఆక్సిజన్ బ్యాంక్ లాంటిది. మొక్కను నాటడంతో పాటు అది వృక్షంగా మారే వరకు ఒక తల్లిలాగా కాపాడుకుంటూ, నిరంతర బాధ్యతగా ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కావాలని, అలాగే మరికొందరిని కూడా ఈ మహా యజ్ఞంలో భాగం చేయాలని కోరుతున్నాను. అలాగే ప్రభుత్వ ఆస్పత్రిలోని సౌకర్యాలను, రోగులను పరామర్శించి రోగులకు అందుతున్న వైద్యం గురించి ఆస్పత్రి వైద్యులు సాధు వెంకటేశ్వర్లు, పోతిరెడ్డి నాగలక్ష్మి, తాతిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తిని అడిగి తెలుసుకొని, వైద్యుల పనితీరుపట్ల సంతోషం వ్యక్తం చేసారు. స్వయంగా మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ సుప్రజ ప్రభుత్వ ఆస్పత్రిలో దంతాలకు చెకప్ చేయించుకోవడం జరిగింది. ప్రజలందరు కూడా ప్రభుత్వం అందించే వైద్య సదుపాయాలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సెత్తెం ప్రతాప్, బీజేపీ నాయకులు ఉట్టి శ్రీనివాసులు (జిల్లా ప్రధాన కార్యదర్శి), పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు నాగేంద్ర, నారొజు రమణాచారి (విశ్వకర్మ జిల్లా కన్వీనర్ ), జిల్లా కార్యదర్శి పందరి పల్లంశెట్టి, మండల ప్రధాన కార్యదర్శి దుల్ల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు కొమినేని రవీంద్ర, కిసాన్ మోర్చా అధ్యక్షుడు తమ్మిశెట్టి రమణ, ఉపాధ్యక్షుడు పోకల బ్రహ్మయ్య, జనసేన నగిరి రమణ, షేక్ ఇమ్రాన్, ఓబీసీ మోర్చా టెంకాయల గురయ్యా, శ్రీనివాసులు మోడీ, కషం గురయ్యా, మండల యువ మోర్చా అధ్యక్షుడు మంగళగిరి భరత్, అభిషేక్, సుదర్శన్‌రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు ఉండేలా శ్రీనివాస్‌రెడ్డి, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.








# బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు

### కుటుంబాలను పరామర్శించిన సిపిఎం నేతలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 5)

ఒంగోలు మండలం చెరువుకొమ్ముపాలెంలో నీటి కుంటలో మునిగి చనిపోయిన నలుగురు చిన్నారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు డిమాండ్ చేశారు. ఒంగోలు రిమ్స్ మార్చురీ వద్ద బాధిత కుటుంబాల సభ్యులను సిపిఎం జిల్లా కమిటీ నేతలు పరామర్శించారు. ఇద్దరు కుమారులను కోల్పోయిన తండ్రి  కరేటి కళ్యాణ్ చక్రవర్తి, మృతి చెందిన ఇల్లా దినేష్ తల్లి లక్ష్మిని ఓదార్చి మనోధైర్యంతో ఉండాలని కోరారు.చిన్నారులు మృతి పట్ల సంతాపం ప్రకటించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు మాట్లాడుతూ నీటి కుంటలో పడి నలుగురు చిన్నారులు మృతి చెందడం బాధాకర విషయమన్నారు. చెరువుకొమ్ముపాలెంలో మట్టి అక్రమ తవ్వకాలు జరిగి కుంటలోకి నీరు చేరిందని, లోతు తెలియని చిన్నారులు అందులోకి దిగి మరణించారన్నారు. గనులు భూగర్భ జల శాఖ అక్రమ తవ్వకాలను నివారించుంటే ఇటువంటి ప్రమాదం జరిగి ఉండేది కాదన్నారు. చెరువుకొమ్ముపాలెంలో అక్రమ మట్టి తవ్వకాలు అరికట్టేందుకు గనుల శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు,ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మరణించిన నలుగురు చిన్నారుల కుటుంబాలను ఆదుకోవాలని,, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని  ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు బి రఘురాం పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రజల సంతృప్తి మేరకు అర్జీలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జూన్ 5)

జిల్లాలో ప్రజల సంతృప్తి మేరకు అర్జీలను పరిష్కరించ డానికి  చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక శ్రీనివాస ఫంక్షన్‌హాల్‌లో మార్కాపురం నియోజకవర్గస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యలను పరిష్కరించడానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక నెలలో ఒక నియోజకవర్గంలో నాలుగు సార్లు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించాలని ఆదే శించడం జరిగింద న్నారు. మార్కాపురం నియోజకవర్గ సంబంధించి ఇప్పటికే మూడు వారాలపాటు నియోజకవర్గస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారం కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. నాలుగో వారం ఈరోజు నిర్వహిస్తున్నట్లు ఆమె చెప్పారు. మార్కాపురం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలనుండి వచ్చిన అర్జీలను పరిశీలించి  సోమవారం నాటికి ఎండార్స్మెంట్ ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల సంతృప్తి కేవలం60 శాతం మాత్రమే ఉందని దానిని 90% వరకు తీసుకెళ్లి విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో రెవెన్యూ మరియు భూసమస్యలకు సంబంధించిన అర్జీలు ఎక్కువగా వస్తు న్నాయన్నారు. అర్జీదారులకు మండల సర్వేయర్లు ముందుగా నోటీసులు జారీ చేసి అర్జీదారుల సమక్షంలో భూములు సర్వేలు చేపట్టాలని ఆమె చెప్పారు. మార్కాపురం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మొత్తం 66 అర్జీలు వచ్చాయని వీటిలో 43 అర్జీలు రెవెన్యూ అంశాలకు సంబంధిం చినవి 23 ఇతర శాఖ లకుసంబంధించిన అర్జీలు వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను అధికారులు సత్వరమే పరిష్కరించే దిశగా పని చేయాలని ఆయన చెప్పారు. మార్కాపురం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను వారం రోజుల్లోగా పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, విద్యుత్‌శాఖ ఎస్ఈ అబ్దుల్ కరీం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాలాజీ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి బాలునాయక్, తదితరులు పాల్గొన్నారు.



# జూదరులపై ఎస్సై శివకృష్ణారెడ్డి ఉక్కుపాదం

### సైదాపురంలో పేకాట స్థావరం పై దాడి

### 8 మంది అరెస్ట్, రూ.1.35 లక్షలు స్వాధీనం

(షణ్ముఖ వెలుగు, కంభం, జూన్ 5)



అక్రమ పేకాట నిర్వహణపై కంభం పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. కంభం మండలంలోని సైదాపురం గ్రామం జెండాచెట్టు ప్రాంతంలో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు కంభం ఎస్ఐ శివకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మికంగా దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి 4 మొబైల్ ఫోన్లు మరియు రూ.1,35,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివకృష్ణారెడ్డి మాట్లాడుతూ అక్రమ జూదం, పేకాట, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానిక ప్రజలు అనుమానాస్పద లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని  కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలి

### ఎపిఓ

(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జూన్ 5)



ప్రతి ఒక్కరు మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఎపిఓ లక్ష్మీ దేవి అన్నారు. ప్రపంచ పర్యావరణ దీనోత్సవం సందర్భంగా మండలంలోని కేజీబీవీ స్కూల్ నందు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం అనంత అరణ్య ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా నెట్ జీరో, ఆరోగ్యకరమైన క్యాంపస్ కార్యక్రమం క్రింద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఇంచార్జి ఎంపిడిఓ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ పర్యావరణం బాగుంటేనే ప్రజలందరు క్షేమంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో పూర్ణచంద్రరావు, ఉపాధి హామీ ఏపిఓ లక్ష్మీ దేవి, పంచాయితీ కార్యదర్శి సుధీర్, ప్రిన్సిపల్ సుమాంజలి, హార్టుఫుల్ నెస్ టీమ్ సభ్యులు, ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్‌లు రాజశేఖర్, జయరావు, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడాన్ని అలవాటుగా మార్చుకోండి
# ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించండి

## పర్యావరణ దినోత్సవం రోజున పిలుపునిచ్చిన ఎమ్మెల్యే ఇంటూరి
## కందుకూరులో సైకిల్ యాత్ర చేసిన ఎమ్మెల్యే, అధికారులు





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 5)

ప్రతి ఒక్కరూ తమ వంతుగా మొక్కలు నాటడం అలవాటుగా చేసుకుని, పర్యావరణాన్ని కాపాడాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కందుకూరు పట్టణంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సైకిల్ యాత్రలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ, మున్సిపల్ కమిషనర్ అనూష, ఇతర అధికారులు, కూటమి పార్టీల నేతలతో కలిసి మున్సిపల్ కార్యాలయం నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు సైకిల్ తొక్కారు. వీలున్నంతవరకు మోటారు వాహనాల వినియోగం తగ్గించేందుకు ప్రయత్నించాలని ప్రజలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం మొక్కలు నాటారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ చిన్నతనంలో పర్యావరణం



సమతుల్యంగా ఉండి సకాలంలో వర్షాలు కురిసేవని గుర్తు చేసుకున్నారు. రాను రాను ఉష్ణోగ్రతలు పెరిగిపోవడానికి, పచ్చదనం తగ్గిపోవటమే కారణమన్నారు. రకరకాల కారణాలతో చెట్లను విపరీతంగా కొట్టివేయడం వల్ల, మనకు మనమే నష్టం చేసుకుంటున్నామని ఎమ్మెల్యే అన్నారు. అలాగే ప్లాస్టిక్ వాడకం విపరీతంగా పెరిగిందని, ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలే శాపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే నాగేశ్వరరావు చెబుతూ మొక్కలు ఎక్కువగా నాటాలని పిలుపునిచ్చారు. అలాగే వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కోరారు. కేవలం పర్యావరణ దినోత్సవం రోజున మాత్రమే కాకుండా, మిగిలిన రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తిని పాటించాలన్నారు. అటు పర్యావరణం, ఇటు పొదుపు చర్యల్లో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం అనేక జాగ్రత్తలు తీసుకుంటుందని ఎమ్మెల్యే చెప్పారు. ప్రభుత్వ పెద్దలు, మంత్రులు, అధికారులు కూడా వాహనాలను పరిమితంగా ఉపయోగిస్తూ ప్రజలకు మంచి సందేశాన్ని ఇస్తున్నారని పేర్కొన్నారు. సబ్ కలెక్టర్ హిమవంశీ మాట్లాడుతూ ప్రస్తుతం నమోదవుతున్న ఉష్ణోగ్రతలకు అందరూ ఇబ్బందులు పడడం చూస్తున్నామని, ఏడాదికేడాది అవి పెరుగుతూనే ఉన్నాయన్నారు.



వాటి నుంచి ఉపశమనం పొందడానికి కొత్తగా మొక్కలు నాటడంతో పాటు, ఉన్న చెట్లను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పచ్చదనాన్ని పెంచేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామని మున్సిపల్ కమిషనర్ అనూష తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రూరల్ అధ్యక్షుడు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు శ్రీను, తెలుగు రైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, అన్న క్యాంటీన్ చైర్మన్ కొండలరావు, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, నియోజవర్గ ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు పువ్వాడ మౌనిక, అశ్విని సుధారాణి, పార్టీ నాయకులు రెబ్బవరపు మాల్యాద్రి, చుండూరి శ్రీను, వడ్డెళ్ళ రవిచంద్ర, గొంది నరసింగరావు, మెండా లెనిన్, కోటపూరి శ్రీను, భవనాసి వెంకటేశ్వర్లు, ముప్పవరపు వేణు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మన డబ్బు – మన లెక్కలు




(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జూన్ 5)

మన డబ్బు మన లెక్కలు పొదుపు భద్రత కొరకు, అప్పు లెక్కల కొరకు మండలంలోని వెంకుపాలెం గ్రామంలో శుక్రవారం ఎస్సీ ఆర్ పి ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్థిక పారదర్శకం కొరకు సూపర్ నారీ యాప్ ప్రవేశ పెట్టడం జరిగిందని దానిలో భాగంగా వెంకుపాలెం గ్రామంలో సంఘం సభ్యులకు అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీసీ వెంకటేశ్వర్లు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# నవచేత పై అవగాహన



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జూన్ 5)

చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదల సమగ్ర అభివృద్ధి దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అమలు చేస్తున్న నవచేతన కార్యక్రమం పై శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్వాడీలకు అవగాహన కల్పించారు. ఆరు సంవత్సరాల లోపు పిల్లల ఎదుగుదల అరభివృద్ధిని క్రమం తప్పకుండా పరిశీలించి సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించే చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. జీవితంలో చిన్నారులకు తొలి వెయ్యి రోజులు అత్యంత కీలకమని, ఈ దశలో మెదడు అభివృద్ధి వేగంగా జరుగుతుందని వివరించారు. పిల్లలు ఎదుగుదలలో సమస్యలు కనిపిస్తే వెంటనే వైద్య సేవలు అందించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సుశీల, ఎంపీడీవో సుజాత, వైద్య అధికారులు రవికిరణ్ మల్లికార్జునరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ రిజ్వాన, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లాలో దళిత కుటుంబానికి తీరని అన్యాయం

### అండగా నిలవాల్సిన పోలీసులే తమను నరకయాతనకు గురిచేస్తున్నారు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 5)

ప్రకాశం జిల్లాలో దళిత కుటుంబానికి తీరని అన్యాయం జరిగిందని అండగా నిలవాల్సిన పోలీసులే తమను నరక యాతనకు గురిచేస్తున్నారంటూ ఒంగోలుల లోని పాపా కాలనీకి పాలేటి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశాడు. తన కుమార్తెల చదువుల కోసం ఇమ్రాన్ అనే వ్యక్తి దగ్గర ఇల్లు తాకట్టు పెట్టి విజయవాడ వెళ్లామని, తిరిగి వచ్చి అప్పు తీర్చేస్తాం అని, మా ఇల్లు మాకు ఇవ్వమని కోరామన్నారు. ఇల్లు ఇవ్వకపోగా రాజకీయ, డబ్బు బలంతో బెదిరింపులకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమంతో పాటు డీఎస్పీ ఆఫీసులో ఫిర్యాదు చేసినప్పటికీ తమకు న్యాయం జరగలేదన్నారు. తాలూకా పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్ఐలు ఇమ్రాన్ అనే వ్యక్తికే సపోర్ట్ చేస్తున్నారని, కోర్టు ఆర్డర్ ఉన్నా కూడా తమను, తమ ఆడపిల్లలను అర్ధరాత్రి పూట స్టేషన్‌కు పిలిపించి కులం పేరుతో దూషిస్తూ, తీవ్రంగా వేధిస్తున్నారని ఆరోపిస్తున్నారు. పోలీసుల వేధింపులు తట్టుకోలేక తన భార్య గురువారం రాత్రి పాలేటి వెంకట లక్ష్మీ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందన్నారు. తమ కుటుంబానికి ఏ ప్రమాదం జరిగినా తాలూకా సీఐ, ఎస్ఐ, ఇమ్రాన్ లదే బాధ్యత అని శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# భూబకాసురుడు “బొల్లా” బ్రహ్మనాయుడు

## దేశాల సరిహద్దులు దాటిన బొల్లా అక్రమాలు



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జూన్ 5)

### గండిపేట కేసు నిష్పక్షపాతంగా విచారణ జరపాలి
### బొల్లా పై కఠిన చర్యలు తీసుకోవాలి
### ఏపీలో బొల్లా అక్రమాలపై “సిట్ ” విచారణ
### ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

ప్రజాప్రతినిధి ముసుగులో ఉన్న భూ బకాసురుడు బొల్లా బ్రహ్మనాయుడు అని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ పట్టణంలోని తన కార్యాలయంలో శుక్రవారం జీవీ ఆంజనేయులు విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షరం ముక్కరాని బొల్లా బ్రహ్మనాయుడు వేలకోట్ల అవినీతికి పాల్పడటం అతని క్రిమినల్ బ్రెయిన్‌కి నిదర్శనమని ధ్వజమెత్తారు. అబద్ధాన్ని కూడా అతికినట్లు చెప్పటంలో ఆరితేరిన బొల్లా బ్రహ్మనాయుడు వినుకొండ ప్రాంత ప్రజలు ఇచ్చిన ఒక్క అవకాశాన్ని వేల కోట్ల అక్రమాలకు వినియోగించుకున్నారని దుయ్యబట్టారు. పేదల భూములు, ప్రభుత్వ భూములే లక్ష్యంగా సాగిన బొల్లా భూ కబ్జా వ్యవహారంలో తీగలాగితే డొంక కదిలినట్లుగా అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయన్నారు. గండిపేటలో సర్వే నెం.18లో రు.1500ల కోట్లు విలువచేసే సుమారు 10 ఎకరాల ప్రభుత్వ భూమిపై కన్నేసి, ప్రభుత్వ ఉన్నతాధికారుల సంతకాలు కూడా ఫోర్జరీ చేసి, నకిలీ జీవోలు సృష్టించిన ఘనుడు బొల్లా బ్రహ్మనాయుడు అని ఆరోపించారు. రు.8 కోట్ల రూపాయలు తప్పుడు జీవోలు తయారు చేసేందుకు ఇచ్చాడంటే ఏ స్థాయిలో బొల్లా అవినీతి రాజ్యమేలుతుందో, భూదోపిడీలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు జీవీ ఆంజనేయులు. బొల్లా చేసే అరాచకాలు, అన్యాయాలు, భూ కబ్జాలకు ఇబ్బంది కలుగకుండా లీగల్ టీంలు ఏర్పాటు చేసుకోవటం అక్రమాలు ఎంత పక్కాగా చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చన్నారు. గండిపేట భూ దోపిడీలో ఏ తప్పూ చేయకపోతే బ్లొల్లా బ్రహ్మనాయుడ రాష్ట్రం దాటి ఎందుకు పారిపోయి కాంచిపురంలో దాక్కున్నాడని ప్రశ్నించారు. బొల్లా బ్రహ్మనాయుడు అక్రమాలు వినుకొండతోపాటు, నరసరావుపేట, విజయవాడ, హైదరాబాదు, బెంగుళూరు, విశాఖట్నం వంటి ప్రాంతాల్లో కూడా వెలుగుచూస్తున్నాయన్నారు. భూ మాఫియా డాన్‌లా మారిన బొల్లా తన స్వార్ధ ప్రయోజనాల కోసం పేదలను బలితీసుకున్నారని ధ్వజమెత్తారు జీవీ. బొల్లా తెలంగాణ రాష్ట్రంలో కొనుగోలు చేసిన ఆస్థులపై సమగ్ర విచారణ జరిపి అక్రమాలను నిగ్గుతేల్చాలని, గండిపేట భూ అక్రమాలపై నిష్పక్షపాత విచారణ జరిపి బొల్లా బ్రహ్మనాయుడుపై, ఆయన బంధువు బొల్లా రమేష్‌పై, బొల్లా అక్రమాలకు సహకరించిన రాధాకృష్ణ వంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బ్రహ్మనాయుడు వినుకొండలో వీసీ రాజనరసింహారెడ్డి భూములను బెదిరించి లాక్కున్నారని, జోసెఫ్ ఫెడరిక్ అనే దళితుని భూమిని కబ్జా చేశాడని, నరసరావుపేటలో ఏబీఎం భూములు కబ్జా చేశారని, అమరా విద్యాసంస్థ యజమానిని పొట్టనబెట్టుకున్నారని, ఎంతో మంది పేదలను బెదిరించి, అక్రమ కేసులు పెట్టి వారి ఆస్థులను బొల్లా సొంతం చేసుకున్న మాట వాస్తవం కాదా అని జీవీ ఆంజనేయులు నిలదీశారు.

**బొల్లాపై “సిట” విచారణ....**

రాష్ట్రవ్యాప్తంగా మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అక్రమాలపై విచారణ జరిపేందుకు సిట్ విచారణకు ఆదేశించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును జీవీ ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. వివాదాస్పద ఆస్థులు, ప్రభుత్వ ఆస్థులు, పేదల ఆస్థులు దుర్మార్గంగా కబ్జాచేసిన భూ మాఫియా డాన్ బొల్లా బ్రహ్మనాయుడు పాపాలు పండాయన్నారు. వినుకొండ ప్రాంతానికి చెందిన బొల్లా బ్రహ్మనాయుడు, ఆయన బంధువు బొల్లా రమేష్‌లు దుర్మార్గాలు, అక్రమాలు, భూ కబ్జాలకు పాల్పడటం వినుకొండ ప్రాంతానికి మాయని మచ్చగా మారిందన్నారు. భవిష్యత్‌లో లాంటి అక్రమాలు చేయలాంటే భయపడేలా కఠిన చర్యలు తీసుకుంటామని వినుకొండ నియోజకవర్గ ప్రజలకు ఆయన భరోసా ఇచ్చారు.

**జగన్ అనుచరులంతా ఇంతే....**

మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఒక్కడే కాదని, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనుచరులు, ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు అంతా ఇదే విధంగా రాష్ట్రాన్ని దోచుకున్నారని జీవీ ఆంజనేయులు ధ్వజమెత్తారు. వైసీపీ దోపిడీలు, అరాచకాలకు ప్రతిఫలమే ప్రజలు ఓటు ద్వారా గట్టి గుణపాఠం చెప్పారని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంపై అబద్ధాలు, అసత్యాలు, వెన్నుపోటు ప్రచారం చేస్తున్న నిజమైన దుర్మార్గుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఆ పార్టీనాయకులను ప్రజలు విశ్వసించరని అన్నారు.

# ప్రమాదాల నివారణకు పోలీసుల ప్రత్యేక చర్యలు

### కంభం పట్టణంలో భద్రత కోసం ప్రత్యేక అద్దాల ఏర్పాటు
### ఎస్ఐ శివ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చర్యలు






(షణ్ముఖ వెలుగు, కంభం, జూన్ 5)

జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు కంభం ఎస్ఐ శివ కృష్ణారెడ్డి రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక అద్దాలతో పాటు “నెమ్మదిగా వెళ్లండి-కంభం పోలీసులు” అనే హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా కంభం పట్టణంలోని మూడు రోడ్లు కలిసే కూడలి వద్ద, అలాగే పాత గిద్దలూరు రహదారిలో చిన్న కంభం సమీపంలోని ప్రమాదకర మలుపు వద్ద ప్రత్యేక అద్దాలను ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతాల్లో వాహనదారులు కూడళ్లు, మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలను సులభంగా గుర్తించలేక ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉండటంతో, ప్రత్యేక అద్దాల ద్వారా విస్తృత దృశ్యం కనిపించేలా చర్యలు తీసుకున్నారు. దీంతో బ్లైండ్ స్పాట్లలో ఉన్న వాహనాలను ముందుగానే గుర్తించి సురక్షితంగా ప్రయాణించే అవకాశం కలుగుతుంది. ఈ చర్యల ప్రధాన ఉద్దేశాలు మలుపులు, కూడళ్ల వద్ద స్పష్టమైన దృశ్యం కల్పించడం, రోడ్డు ప్రమాదాలను నివారించడం వాహనదారుల్లో వేగ నియంత్రణపై అవగాహన పెంచడం, ప్రజల భాగస్వామ్యంతో ట్రాఫిక్ నిర్వహణను బలోపేతం చేయడం. ఈ సందర్భంగా ఎస్సై శివ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, కూడళ్లు మరియు మలుపుల వద్ద వేగాన్ని తగ్గించాలని, నిర్లక్ష్యంగా వాహనాలు నడపకుండా రోడ్డు భద్రతకు సహకరించాలని కోరారు. రోడ్డు భద్రత అందరి బాధ్యత-నెమ్మదిగా ప్రయాణించండి సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోండి అని ఎస్ఐ పేర్కొన్నారు.